News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక


Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :222 | ఖమ్మం | శుక్రవారం, సెప్టెంబర్ 27, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# కాళేశ్వరం మ్యాన్ మేడ్ వండరే అయితే ఎట్ల కూలింది?

- ఆ ప్రాజెక్టు కోసమే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లోని సగం మంది పనిచేసిన్రు
- వాళ్లపై చర్యలు తీసుకుంటే డిపార్ట్‌మెంట్‌నే మూసెయ్యాల్సిన పరిస్థితి : సీఎం రేవంత్
- జ్యుడీషియల్ కమిషన్ అడిగే ప్రశ్నలకు ఆఫీసర్ల దగ్గర ఆన్సర్లేవి?
- పొలిటికల్ ఎగ్జిక్యూటివ్ తప్పుడు నిర్ణయాలు క్షేత్రస్థాయిలోనే రిజెక్ట్ కావాలి
- అట్ల కాకపోతేనే కాళేశ్వరం లాంటి తప్పులు జరుగుతున్నయ్
- నెహ్రూ కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం ఎన్ని వరదలొచ్చినా బలంగా ఉన్నయ్
- లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కండ్ల ముందే కూలింది
- 687 మంది కొత్త ఏఈఈలకు అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేత



కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి కారణమెవరో, లోపం ఎక్కడ ఉందో కొత్తగా వచ్చిన ఏఈఈలు తేల్చాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ట్రైనింగ్‌లో భాగంగా ఆ ప్రాజెక్టును కేస్ స్టడీగా తీసుకొని రీసెర్చ్ చేయాలన్నారు. మ్యాన్‌మేడ్ వండర్ అని కాళేశ్వరం గురించి కొందరు చెప్పుకుంటున్నారని.. మ్యాన్ మేడ్ వండరే అయితే ఎట్ల కూలిందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. "కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను మొత్తంగా రూ.1.47 లక్షల కోట్లకు పెంచారు. ఇప్పటికే రూ.లక్ష కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు. ఆ ప్రాజెక్టును పూర్తి చేయాలంటే ఇంకా రూ.47 వేల కోట్లు కావాలి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టినా లక్ష ఎకరాలకు నీళ్లివ్వలేదు. కేవలం 52 వేల ఎకరాలకే నీళ్లిచ్చారు. ఇది అధికారిక లెక్క. మ్యాన్‌మేడ్ వండర్లంటే హిమాయత్‌సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలు. వందేండ్లయినా అవి నిలబడి.. హైదరాబాద్ నగరానికి తాగునీటిని అందిస్తున్నాయి" అని తెలిపారు. "నాడు నాగార్జునసాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ వంటి ప్రాజెక్టులను నెహ్రూ నిర్మించారు. అవే తెలంగాణకు లైఫ్‌లైన్ అయ్యాయి. ఇప్పటివరకు వచ్చిన విపత్తులు, వరద పోట్లను ఆ ప్రాజెక్టులు తట్టుకుని నిలబడ్డాయి. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను నాణ్యతలేకుండా కట్టి ఉండుంటే.. ఈపాటికే కొట్టుకుపోయేవి. కానీ, రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం మన కండ్ల ముందే కూలిపోయింది. దీనికి ఎవరిని బాధ్యులను చేయాలి. పెద్దలు చెప్పినట్టు పనిమంతుడు పందిరి వేస్తే కుక్క తోక తగిలి కూలిపోయిందన్నట్టుగా కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితి తయారైంది" అని వ్యాఖ్యానించారు. కొత్తగా రిక్రూట్ అయిన 687 మంది ఏఈఈల కు గురువారం జలసౌధలో సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి కారణం ప్రజాప్రతినిధులదో, ఉన్నతాధికారులదో, ఈఎన్‌సీలు, సీఈలు, ఎస్‌ఈలదో లేదా క్షేత్రస్థాయి అధికారులదో తేల్చాలని కొత్త ఏఈఈలకు సూచించారు.

### ఇరిగేషన్ ఆఫీసర్లు కండ్లు తెరవాలి

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎవరిని ఏమనాలో తెలియడం లేదని, ఆ ప్రాజెక్టు కోసమే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లోని సగం మంది పనిచేశారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వాళ్లందరిమీదా చర్యలు తీసుకుంటే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌నే మూసుకోవాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. చర్యలు తీసుకోకుంటే మళ్లీ వాళ్లనే

వివరాలు 2లో..



# గనుల ఘనుడి అరెస్టు

- గనులశాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డిని హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్న ఏసీబీ
- కూటమి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే పరారీ
- ఈ నెల 11న ఆయనపై కేసు నమోదు.. ఎట్టకేలకు అరెస్టు
- నేడు విజయవాడకు తరలింపు
- వైకాపా ఇసుక దోపిడీకి వెన్నుదన్నుగా నిలిచినట్లుగా దర్యాప్తులో గుర్తింపు

వివరాలు 2లో..



# మూసీ రివర్ బెడ్‌లో సర్వే షురూ

- అక్కడి వాళ్లను ఒప్పించి.. ఖాళీ చేయిస్తున్న స్పెషల్ టీమ్స్
- డబుల్ బెడ్రూం ఇండ్లకు 11 కుటుంబాల తరలింపు
- గండిపేట్ ఏరియాలో 32 షెడ్లను స్వచ్ఛందంగా కూల్చేసుకున్న నిర్వాహకులు
- వారంలోనే రివర్ బెడ్ ఏరియాలో కూల్చివేతలు?

మూసీ రివర్ బెడ్‌లో స్పెషల్ టీమ్స్ సర్వే మొదలైంది. అక్కడ నివసిస్తున్న వాళ్ల వివరాలు తెలుసుకొని, వాళ్లను ఖాళీ చేసేలా ఒప్పించడంతో పాటు వాళ్ల ఇండ్లకు మార్కింగ్‌చేసే పనిలో టీమ్స్ నిమ్మగమయ్యాయి. తొలిరోజు గురువారం రివర్ బెడ్ ఏరియాల్లోని పలు ఇండ్లకు టీమ్స్‌లోని అధికారులు మార్కింగ్ చేశారు. ఇక్కడి వారికి ప్రభుత్వం ఇచ్చే డబుల్ బెడ్రూం ఇండ్ల గురించి వివరించారు. ఇక్కడ ఉంటే వరదలతో సమస్యలు వస్తాయని, ఇప్పటికే ఎన్నోసార్లు తిప్పలు పడ్డారని..

వివరాలు 2లో..

# జగన్ నుంచి డిక్లరేషన్ కోరనున్న తితిదే

సంతకం చేసిన తర్వాతే దర్శనానికి అనుమతి

చట్టప్రకారం వ్యవహరిస్తామంటున్న అధికారులు



శ్రీవారి దర్శనం కోసం వచ్చే అన్యమతస్థుల నుంచి డిక్లరేషన్ కోరినట్లే మాజీ సీఎం జగన్ నుంచీ తీసుకునేందుకు తితిదే అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ముందుగానే అతిథిగృహం వద్దకు వెళ్లి ఆయనకు డిక్లరేషన్ ఫారాన్ని అందించనున్నారు. ఆయన సంతకం చేస్తే దర్శనానికి అనుమతించనున్నారు. తిరస్కరిస్తే దేవాదాయశాఖ చట్టప్రకారం నడుచుకుంటామని తితిదే అధికారులు చెబుతున్నారు. అంటే డిక్లరేషన్‌పై సంతకం పెట్టకపోతే దర్శనానికి అనుమతించరని స్పష్టమవుతోంది. వైకాపా హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం

వివరాలు 2లో..

# ఒక్కరే కొట్లాడితే తెలంగాణ రాలే..




ఒక్కరే కొట్లాడితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రాలేదని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండ రామ్ అన్నారు. (సెప్టెంబర్ 26) హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆత్మీయ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కోదండ రామ్ మాట్లాడుతూ.. తెలంగాణ కోసం పోరాడిన మనం ఒక మార్పును తెచ్చుకున్నామన్నారు. "సంఘటితంగా పోరాడితే తెలంగాణ వచ్చింది. నేను ఒక్కడినే కొట్లాడిన, నేనే

వివరాలు 2లో..



# డీజే చప్పుళ్లతో గుండెలు అదురుతున్నయని ఆందోళన

- హైదరాబాద్‌లో డీజే సౌండ్స్, టపాసుల వాడకంపై సీపీ కీలక సమావేశం
- వివిధ పార్టీలు, వర్గాలతో రౌండ్ టేబుల్ సమావేశం
- డీజే శబ్దాలపై ఫిర్యాదులు వస్తున్నట్లు వెల్లడి
- అభిప్రాయ సేకరణ చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్న సీపీ

హైదరాబాద్ :ర్యాలీలలో డీజే, టపాసులు వాడటంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. నగరంలో డీజేల విషయంలో త్వరలో గైడ్ లైన్స్ జారీ చేస్తామని డీజీపీ జితేందర్ ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో... నగర సీపీ ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ మాట్లాడుతూ... డీజే శబ్దాలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, వీటితో వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. డీజే శబ్దాలు ఎక్కువ అవుతుండటంతో గుండె అదురుతుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నట్లు చెప్పారు. గణేశ్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీలో విపరీతంగా డీజే నృత్యాలు చేస్తున్నారని,

వివరాలు 2లో..

# జనసేనలో చేరిన బాలినేని, సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య... కండువా కప్పిన పవన్ కల్యాణ్

- ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన బాలినేని శ్రీనివాసరెడ్డి
- పవన్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిక
- సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య కూడా జనసేనలోకి ఎంట్రీ
- పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్న పవన్



జగన్ బంధువు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ సాయంత్రం జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో... బాలినేనికి అధినేత పవన్ కల్యాణ్

వివరాలు 2లో..

# 6 నెలల్లో నీళ్లొచ్చే ప్రాజెక్టులపైనే ఫోకస్ పెట్టండి



- ఐదారేండ్లు పట్టే వాటిపై ఖర్చు చేస్తే లాభం ఉండదు : సీఎం రేవంత్
- త్వరగా పూర్తయ్యే ప్రాజెక్టులకు గ్రీన్ చానెల్ ద్వారా బిల్లుల చెల్లింపు
- భూసేకరణ, ఇతర సమస్యలను పరిష్కరించండి
- పూడికతీతపై ఇతర రాష్ట్రాల్లో స్టడీ చేయాలని అధికారులకు ఆదేశం

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్య క్రమంలో పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆరు నెలల్లో వీలైనంత ఎక్కువ ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యంగా పూర్తి చేయాలని సూచించారు. రెండేండ్లలో పూర్తయ్యే ప్రాజెక్టుల

వివరాలు 2లో..

# పరమ నిక్కృష్టుడివి... నీలాంటి వాళ్లకు టీడీపీలో స్థానం లేదు

- విజయసాయి, అచ్చెన్న మధ్య పేలుతున్న మాటల తూటాలు
- పంచభూతాలను కూడా కబ్జా చేసే నిక్కృష్టుడివి అన్న అచ్చెన్న
- చేసిన తప్పుకు శిక్ష అనుభవించాల్సిందేనని వ్యాఖ్య

వివరాలు 2లో..



వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, టీడీపీ నేత, మంత్రి అచ్చెన్నాయుడు మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. కమ్మ కుల పార్టీ టీడీపీలోకి వచ్చేందుకు తాను ప్రయత్నించానా అని అచ్చెన్నపై విజయసాయి మండిపడ్డ సంగతి తెలిసిందే. అచ్చెన్న శరీరాకృతిని కించపరిచే వ్యాఖ్యలు కూడా చేశారు. విజయసాయి వ్యాఖ్యలకు అచ్చెన్న అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. విజయసాయిరెడ్డీ... నీలాగా ఆర్థిక దోపిడీ చేసే దుర్మార్గపు బుద్ధి, ఆర్థిక నేరాలకు సలహాలు



# హైడ్రా బాధితులకు అండగా ఉంటాం... అక్కడకు రండి

- హైడ్రా బాధితులకు బీఆర్ఎస్, పార్టీ న్యాయవిభాగం అండగా ఉంటుందన్న కేటీఆర్
- బాధితులు బంజారాహిల్స్‌లోని బీఆర్ఎస్ కార్యాలయానికి రావాలని సూచన
- లేదంటే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను కలవాలన్న కేటీఆర్

వివరాలు 2లో..

# కాళేశ్వరం మ్యాన్ మేడ్ వండరే అయితే ఎట్ల కూలింది?

- మొదటి పేజీ తరువాయి

కొనసాగిస్తున్నారంటూ ఆరోపణలు చేస్తారన్నారు. తన మాటలతోనైనా ఇరిగేషన్ అధికారులు కండ్లు తెరవాలని ఆయన సూచించారు. కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు వెళ్తున్న కొందరు ఆఫీసర్లు అదో గొప్ప ప్రాజెక్ట్ అని చెప్పే ప్రయత్నం చేస్తున్నారని.. కానీ, కమిషన్ చైర్మన్ అడిగే ప్రశ్నలకు ఆ అధికారుల దగ్గర సమాధానం లేకుండా పోతున్నదని అన్నారు. ఒకప్పుడు ఉన్నతాధికారులు, సీఈ సీడీవోల అప్రూవల్ లేకుంటే క్షేత్ర స్థాయిలో ఉన్న ఇంజనీర్లు ఆ నిర్ణయాలను తిరస్కరించి రిమార్క్స్ రాసేటోళ్లని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు ఈఈ చెప్పారని ఏఈఈ.. ఎస్ఈ చెప్పారని ఈఈ.. సీఈ చెప్పారని ఎస్ఈ.. ఈఎన్సీ చెప్పారని సీఈ.. సెక్రటరీ చెప్పారని ఈఎన్సీ.. ముఖ్యమంత్రి చెప్పారని సెక్రటరీ.. ఇలా ఒకరిమీద ఒకరు నెపాన్ని మోపుకునే పరిస్థితి ఉందని విమర్శించారు. అల్టిమేట్‌గా పొలిటికల్ ఎగ్జిక్యూటివ్ తీసుకునే రాంగ్ డెసిషన్లు ఏఈఈ వరకు చేరి వాళ్లే అమలు చేయాల్సి వస్తున్నదని, క్షేత్రస్థాయిలోనే రిజెక్ట్ చేసేస్తే మళ్లీ కాళేశ్వరం లాంటి తప్పులు జరగవని అన్నారు.

ఏ దేశంలోనైనా ఆ దేశ గొప్పతనం గురించి చెప్పాలంటే.. ఆ దేశ నిర్మాణాలను చూపిస్తుంటామని.. లిబర్టీ స్టాట్యూ, ఈఫిల్ టవర్ వంటి వాటిని కట్టింది ఇంజనీర్లేనని, మన దేశంలో బాక్రానంగల్ నుంచి నాగార్జునసాగర్ వరకు, శ్రీశైలం నుంచి శ్రీరాంసాగర్ వరకు ఇంజనీర్లు కట్టినవేనని తెలిపారు. ఇంజనీర్లు కొత్త ప్రపంచాన్ని సృష్టించగలరని, అదే ఇంజనీర్లకున్న శక్తి అని ఆయన అన్నారు.

**కలెక్టర్లు, ఎస్పీలు కూడాఫీల్డ్ విజిట్‌కు వెళ్తలే..ఇది కరెక్ట్ కాదు**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పినట్టు కొత్త ఏఈఈలు క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు. పొలిటికల్ రికమండేషన్లతో వస్తే.. దూరంగా తిండి ఒక్కపూటే దొరికే చోట, లేదంటే అడవుల్లో పోస్టింగ్ ఇప్పిస్తామని అన్నారు. "ఏ వృత్తిలో అయినా క్షేత్ర స్థాయిలో అనుభవం ఉన్నవాళ్లే రాణిస్తారు. కింది నుంచి అన్నీ చూస్తూ చూస్తూ పైకి వచ్చామంటూ సినిమాల్లో, రాజకీయాల్లో చెప్తూ ఉంటారు. ఉదాహరణకు పీవీ నర్సింహారావు, నీలం సంజీవ రెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి వంటి వాళ్లు రాజకీయాల్లో సర్పంచులుగా తమ ప్రస్థానాన్ని ప్రారంభించి రాష్ట్రపతులుగా, ప్రధానులుగా, సీఎంలుగా ఎదిగారు. అధికారుల్లోనూ క్షేత్ర స్థాయిలో ఏఈఈలుగా పనిచేసిన వా ళ్లు ఇచ్చే రిపోర్టు ఆధారంగానే డీఈఈలు, ఈఈలు నిర్ణయాలు తీసుకుంటారు. ఏఈఈలు, జేఈలుగా పనిచేసే కొందరు తెలివిగా వ్యవహరిస్తుంటారు. ఒక ప్రాజెక్టు వద్దకు ఫీల్డ్ విజిట్‌కు వచ్చే ఉన్నతాధికారులకు ఇదే క్వాలిటీ అన్ని ప్రాజెక్టుల్లో ఉంటుందని చెప్తుంటారు. అలాంటి సందర్భాల్లో ఇతర ప్రాజెక్టుల్లో లోపాలు వచ్చినప్పుడు తప్పించుకునే అవకాశం ఉండదు" అని ఆయన అన్నారు. గతంలో కాంట్రాక్టర్లుగానీ, అధికారులుగానీ పొద్దున్నే 5 గంటలకే ఫీల్డ్ విజిట్‌కు వెళ్లేవారని.. గ్రౌండ్ రిపోర్ట్‌ను సొంతంగా చూసి రిమార్క్స్ రాసేటోళ్లని, దీంతో అధికారులు ఇన్‌స్పెక్షన్ వచ్చినా పెద్ద తేడాలు వచ్చేది కాదని తెలిపారు. క్షేత్రస్థాయిలో తిరగడం వల్ల, పనిచేయడం వల్ల మనం తీసుకునే నిర్ణయాల్లో తప్పిదాలకు చాలా తక్కువ అవకాశం ఉంటుందన్నారు. "కొన్నాళ్లుగా ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్‌కు వెళ్లే అధికారులు తగ్గిపోయారు. తొమ్మిది నెలలుగా దీన్ని చూస్తున్న. ఇంజనీర్లు మాత్రమే కాదు.. కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా స్థాయి అధికారులూ ఫీల్డ్ విజిట్‌కు వెళ్తలేరు. వాళ్లు ఎన్నిసార్లు ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్‌కు వెళ్లారో సర్వీసు రికార్డుల్లో రాయాల్సిందిగా సీఎస్‌కు ఇటీవల ఆదేశాలిచ్చాను. వారికి ప్రమోషన్లు ఇచ్చేటప్పుడు దీనినే ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశాను" అని ఆయన అన్నారు.

**పెండింగ్ ప్రాజెక్టుల బాధ్యతా ఏఈఈలదే**

ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు తెలంగాణ వచ్చాక కూడా పూర్తి కాలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాణహిత %-% చేవెళ్ల, పాలమూరు %-% రంగారెడ్డి, ఎస్ఎల్బీసీ, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, దేవాదుల, సీతమ్మసాగర్, ఇందిరాసాగర్ వంటి ప్రాజెక్టులు పూర్తి కాలేదని.. పదేండ్లయినా అవి పూర్తికాకపోవడానికి కారణమెవరని ఆయన ప్రశ్నించారు. ఈ పదేండ్లలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై రూ.2 లక్షల కోట్ల వరకు ఖర్చు చేశారని, అయినా ప్రాజెక్టులను పూర్తి చేసుకోలేకపోయామని అన్నారు. కారణమెవరని ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం కన్నా.. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా క్షేత్రస్థాయిలోనే జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

## గనుల ఘనుడి అరెస్టు

వైకాపా ప్రభుత్వ పెద్దలు గత ఐదేళ్లలో సాగించిన ఇసుక, ఖనిజ, గనుల దోపిడీకి వెన్నుదన్నుగా నిలిచి.. సర్వం తానై వ్యవహరించిన గనులశాఖ పూర్వ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఎట్టకేలకు అరెస్టు చేసింది. హైదరాబాద్‌లో గురువారం రాత్రి 9.30 గంటల సమయంలో ఆయన్ను అదుపులోకి తీసుకుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొన్ని రోజుల తర్వాత పరారైన ఆయన మూడు నెలలుగా తప్పించుకుని తిరుగుతున్నారు. గనుల శాఖలో టెండర్లు, ఒప్పందాలు, ఏపీఎంఎంసీ నిబంధనలు, కార్యకలాపాలు, ఇసుక తవ్వకాల్లో భారీ ఎత్తున అక్రమాలు, అవినీతి, అవకతవకలకు పాల్పడ్డారనే అభియోగాలపై కొన్నాళ్ల కిందట రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది. ఆ నోటీసులు అందివ్వటానికి ప్రయత్నించినా వెంకటరెడ్డి ఆచూకీ లభించలేదు. మరోవైపు గనుల శాఖాధికారుల ఫిర్యాదు మేరకు వెంకటరెడ్డిపై ఈ నెల 11న ఏసీబీ కేసు నమోదు చేసింది. అవినీతి నిరోధక చట్టం, మైన్స్ అండ్ మినరల్స్ చట్టంలోని సెక్షన్లతో పాటు ఐపీసీలోని నేరపూరిత విశ్వాస ఘాతుకం, నేరపూరిత కుట్ర తదితర సెక్షన్ల కింద అభియోగాలు మోపింది. అప్పటి నుంచి దేశంలోని వివిధ ప్రాంతాల్లో గాలిస్తున్న ఏసీబీ బృందాలు.. ఆయన హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తించి అరెస్టు చేశాయి. శుక్రవారం ఉదయం వెంకటరెడ్డిని విజయవాడకు తీసుకొచ్చి, న్యాయస్థానంలో హాజరుపరచనున్నారు.

## జగన్ నుంచి డిక్లరేషన్ కోరనున్న తితిదే

- మొదటి పేజీ తరువాయి

తయారీకి కల్తీ నెయ్యిని వినియోగించిన అంశంపై పెను దుమారం రేగింది. నాటి ప్రభుత్వంతోపాటు అప్పటి తితిదే ఛైర్మన్లుగా వ్యవహరించిన వై.వి.సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ధర్మారెడ్డిలపై భక్తులు పెద్ద ఎత్తున మండిపడుతున్నారు. ఈ వ్యవహారం నడుస్తుండగానే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చేందుకు జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధమయ్యారు. శుక్రవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి వచ్చి, అక్కడినుంచి తిరుమల చేరుకోనున్నారు. శనివారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు. అన్యమతస్థుల్లో సామాన్య భక్తులు శ్రీవారి దర్శనానికి వచ్చినప్పుడు 17వ కంపార్ట్‌మెంటు వద్ద డిక్లరేషన్‌పై సంతకం చేయించుకుంటారు. వీఐపీలు వచ్చినప్పుడు అధికారులే అతిథిగృహం వద్దకు వెళ్లి సంతకాలు తీసుకుంటారు. జగన్ శుక్రవారం తిరుమల వస్తే అతిథిగృహం వద్దకు వెళ్లి తితిదే నిబంధనలు, దేవాదాయశాఖ చట్టంలోని అంశాలను ఆయనకు వివరించి డిక్లరేషన్‌పై సంతకం కోరనున్నారు.

## 6 నెలల్లో నీళ్లొచ్చే ప్రాజెక్టులపైనే ఫోక స్ పెట్టండి

- మొదటి పేజీ తరువాయి

పనులు వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. ఐదారేండ్లయినా పూర్తికాని ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టి నిధులు ఖర్చు చేస్తే లాభం ఉండదన్నారు. ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయిన ప్రాజెక్టులను వచ్చే ఖరీఫ్‌లోగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అందుకు అనుగుణంగా కార్యాచరణను రూపొందించుకోవాలని సూచించారు. ప్రాధాన్య ప్రాజెక్టులు, పెద్ద ప్రాజెక్టుల్లో పూడికతీతపై గురువారం సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ నిర్వహించారు. గోదావరి, కృష్ణా బేసిన్లలోని ప్రాధాన్య ప్రాజెక్టులకు నిధుల ఇబ్బంది రాకుండా చూడాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాదికల్లా రూ.5,700 కోట్లు రిలీజ్ చేయాలని చెప్పారు. తక్కువ సమయంలో ఎక్కువ ఆయకట్టుకు నీటిని అందించే ప్రాజెక్టులకు సంబంధించి గ్రీన్ చానెల్ ద్వారా బిల్లులను చెల్లించాలని సూచించారు.

**సమస్యలుంటే పరిష్కరించుకోండి..**

ప్రాజెక్టుల పూర్తికి అడ్డుగా మారిన సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యంగా విద్యుత్ శాఖతో కొన్ని బిల్లుల చెల్లింపుల సమస్యలు ఉన్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వెంటనే ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంలతో ఇరిగేషన్ శాఖ అధికారులు జాయింట్‌మీటింగ్‌ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూసేకరణను వేగంగా పూర్తి చేసేందుకు రెవెన్యూ శాఖతోనూ సమావేశం కావాలన్నారు. ఆయా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలతో యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు.

పనులు చేపట్టాక భూసేకరణ నిలిచిపోయిందన్న సమస్య రాకుండా చూసుకోవాలని, కొనసాగుతున్న ప్రాజెక్టులన్నింటికీ ముందుగా భూసేకరణ చేయాలని చెప్పారు. భూసేకరణ విషయంలోనూ మానవీయత ఉండాలని, భూములు ఇచ్చే వారితో అధికారులు, ప్రజాప్రతినిధులు సంప్రదింపులు జరపాలని పేర్కొన్నారు. ఇంజనీర్లు ఆఫీసుల్లో ఉండే కుదరదని, ఐఏఎస్‌అధికారుల నుంచి ఇంజనీర్లదాకా అందరూ క్షేత్రస్థాయికి వెళ్లాలని ఆదేశించారు. ఫీల్డ్ విజిట్ చేస్తేనే ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతాయన్నారు. అనంతరం అన్ని జిల్లాల సీఈలు, ఎస్ఈలతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాగా, చిన్న కాళేశ్వరం, మోడికుంటవాగు, లోయర్ పెన్ గంగా, చనాకా కొరాటాదేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, కోయిల్ సాగర్ లిఫ్ట్, కల్వకుర్తి లిఫ్ట్, నెట్టెంపాడు లిఫ్ట్, రాజీవ్ భీమా లిఫ్ట్, ఎస్ఎల్బీసీ, డిండి లిఫ్ట్, ఎస్సారెస్పీ 2, సదర్మాట్ బ్యారేజ్, నీల్వాయి, పాలెంవాగు ప్రాజెక్టులను వీలైనంత తొందరగా పూర్తి చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఇరిగేషన్ అధికారులు సమావేశంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రాజెక్టుల వారీగా పురోగతి, ఎన్ని నిధులు కావాలనే వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు.

**పూడికతీతపై అధ్యయనం..**

రాష్ట్రంలోని మేజర్, మీడియం ప్రాజెక్టుల్లో పూడికతీతపై ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలపై అధ్యయనం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో జరుగుతున్న పనులను అధికారులు వివరించారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల పరిధిలో సగటున 25 శాతం పూడిక, ఇసుక మేటలు ఉన్నాయని ఇటీవల ఒక ఏజెన్సీ అధ్యయన నివేదికలో వెల్లడయిందని ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా వివరించారు.ం

పూడికతీతపై జాతీయ పాలసీని అన్వయం చేసుకునే ముందు మరోసారి సాధ్యాసాధ్యాలు, ఏయే పద్ధతులను అనుసరించాలి? వాటితో ఉండే లాభనష్టాలను మరోసారి బేరీజు వేసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు

## డిక్లరేషన్ సాంప్రదాయాన్ని జగన్ పాటిస్తే బాగుంటుంది!

లోకేశ్ వ్యాఖ్యానించారు. శ్రీకాకుళంలో ఓ పాఠశాల పరిశీలన అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడారు.

"తిరుమల వెళతానంటున్న జగన్ డిక్లరేషన్ ఇచ్చే సాంప్రదాయాన్ని పాటిస్తే బాగుంటుంది. తిరుమల లడ్డూ నాణ్యతా లోపంతో పాటు అనేక సమస్యలను భక్తులు యువగళం పాదయాత్రలో నా దృష్టికి తెచ్చారు. అధికారంలోకి వచ్చాక టీటీడీని ప్రక్షాళన చేయాలని ఈవోకు చెప్పాం.

నెయ్యి సరఫరా చేసే కంపెనీ టర్నోవర్ రూ.250 కోట్లు ఉండాలన్న నిబంధనను వైవి సుబ్బారెడ్డి రూ.150 కోట్లకు తగ్గిస్తూ ఎందుకు సవరించారు? తిరుమలలో జరిగిన అవకతవకలపై నిగ్గు తేల్చేందుకు కమిటీ వేశాం. ఆ కమిటీ విచారణలో వాస్తవాలు బయటకు వస్తాయి. ఇప్పుడు తిరుమల లడ్డూ క్వాలిటీ బాగుందని వైసీపీ ప్రజాప్రతినిధులు కూడా చెబుతున్నారు.

**జగన్ మాదిరి మేం పారిపోయే వ్యక్తులం కాదు!**

జగన్ లా మేం పారిపోయే వ్యక్తులం, కాదు. ఇప్పటికే పెన్షన్లు, మెగా డిఎస్సీ హామీలను అమలు చేశాం. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామని ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రకటించారు. పథకాల అమలుపై మాకు చిత్తశుద్ధి ఉంది. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం.

జగన్ లా పరదాలు కట్టుకుని మేం తిరగడంలేదు. తప్పు చేయకపోతే వారు ఎందుకు భయపడ్డారు? ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలమధ్య ప్రజావేదిక నిర్వహిస్తున్నారు.

**సాక్షి చదివినా,చూసినా ఆరోగ్యానికి హానికరం**

సాక్షి చదివినా, చూసినా ఆరోగ్యానికి హానికరం. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ చేయబోమని కేంద్రమంత్రి కుమారస్వామి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టంగా చెప్పారు.

# హైడ్రా బాధితులకు అండగా ఉంటాం... అక్కడకు రండి

హైడ్రా బాధితులకు తాము అండగా ఉంటామని, ఎవరికైనా ఏమైనా సమస్య వస్తే హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ ఆఫీస్... తెలంగాణ భవన్‌కు రావాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... హైడ్రా బాధితులందరికీ తప్పకుండా తమ పార్టీ, తమ పార్టీ న్యాయవిభాగం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.తమ పార్టీ కార్యాలయం బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 10, రోడ్డు నెంబర్ 12 మధ్యలో ఉంటుందని, బాధితులు అక్కడికి రావొచ్చని సూచించారు. అక్కడ తమ న్యాయవిభాగం సహకారం అందిస్తుందన్నారు. తమకు ఓటు వేసి గెలిపించినందుకు హైదరాబాద్ ప్రజలకు అండగా ఉండాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు.అక్కడకు రాలేని పరిస్థితుల్లో హైదరాబాద్‌లో దాదాపు అందరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ కార్పోరేటర్లే ఉన్నారని, వారి వద్దకు వెళ్లవచ్చన్నారు. న్యాయపరంగా అండగా ఉంటామన్నారు. చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించాలని న్యాయస్థానం ద్వారానే ప్రభుత్వానికి చెప్పిస్తామని తెలిపారు. పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చేస్తున్నారని ఆరోపించారు. సామాన్యుల పట్ల అమానవీయంగా ప్రవర్తించడం దారుణం అన్నారు. ఫుట్‌పాత్‌లపై చిన్న చిన్న దుకాణాలు నడుపుకునే వారు చాలా చిన్న చిన్న వాళ్లేనని అన్నారు. ఆక్రమణల తొలగింపు మంచిదే కానీ... ప్రత్యేకంగా వెండింగ్ జోన్‌ను ఏర్పాటు చేసి వారిని అక్కడి నుంచి పంపించాలని సూచించారు. కోటీశ్వరుల ఆక్రమణలు కూల్చివేస్తే వారికి ఎలాంటి ఇబ్బంది ఉండకపోవచ్చని... కానీ సామాన్యులు ఇబ్బంది పడతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ శాఖ ఏం చేస్తుందో అర్థం కావడం లేదన్నారు. కొంతమంది నివాసాలు రిజిస్ట్రేషన్ అయిన మూడు రోజులకే కూల్చివేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక సర్కస్ నడుపుతున్నారా? అని నిలదీశారు. ఈ ప్రభుత్వానికి దమ్ముంటే పర్మిషన్ ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని సవాల్ చేశారు. అందుకే అన్యాయం జరుగుతున్న వారికి అండగా ఉండాలని తాము నిర్ణయించుకున్నామన్నారు. తాము పేదల వద్దకు వెళ్లి... బుల్డోజర్లను అడ్డుకుంటామన్నారు. తాము ఆక్రమణలను ప్రోత్సహించడం లేదని, కానీ మానవీయ కోణంలో ఆలోచించాలని సూచిస్తున్నామన్నారు. అయినా, ఆక్రమణలు అన్నీ కాంగ్రెస్ వారివే ఉంటాయని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా పేదలకు న్యాయం చేద్దామని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. ఆక్రమణలన్నింటినీ కూల గొట్టాలని ప్రభుత్వం భావిస్తే జీహెచ్ఎంసీ కార్యాలయం నాలా మీదనే ఉందని గుర్తించాలన్నారు. మంత్రులు ఇళ్లు, ఫామ్ హౌస్ లు కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఉన్నాయని ఆరోపించారు.

కుదురుపాకలో స్కూల్ భవనాన్ని ప్రారంభిస్తున్నానని కేటీఆర్ ట్వీట్

పెద్దపల్లి జిల్లాలోని కుదురుపాకలో కేటీఆర్ ఈ రోజు స్కూల్ భవనాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తన గ్రాండ్ పేరెంట్స్ జె.కేశవరావు, లక్ష్మీల జ్ఞాపకార్థం ఈ స్కూల్ భవంతిని నిర్మించినట్లు తెలిపారు.

## జనసేనలో చేరిన బాలినేని, సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య... కండువా కప్పిన పవన్ కల్యాణ్

- మొదటి పేజీ తరువాయి

పార్టీ కండువా కప్పి, జనసేనలోకి సాదరంగా స్వాగతం పలికారు. ఇటీవలే బాలినేని వైసీపీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే.ఇక, వైసీపీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య కూడా బాలినేనితో పాటు ఇవాళ జనసేన పార్టీలో చేరారు. ఉదయభాను, కిలారి రోశయ్యలకు జనసేనాని పవన్ కల్యాణ్ పార్టీ కండువా కప్పారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పవన్ వారికి సూచించారు.

## పరమ నిక్కృష్టుడివి... నీలాంటి వాళ్లకు టీడీపీలో స్థానం లేదు

- మొదటి పేజీ తరువాయి

ఇచ్చే దరిద్రపు బుద్ధి మాకు, మా పార్టీ వాళ్ళకు లేవు అంటూ అచ్చెన్నాయుడు మండిపడ్డారు. "పంచభూతాలను కూడా కబ్జా చేసే పరమ నిక్కృష్ట మనిషివి... వేరే వాళ్ళ గురించి నువ్వు మాట్లాడే సంస్కారాన్ని బట్టి నీకు చాలా తీవ్రమైన మానసిక సమస్య ఉందని అర్థమవుతోంది... కర్మ నీ దూల తీర్చే సమయం వచ్చింది... సుదీర్ఘకాలం జైలు జీవితానికి సిద్ధంగా ఉండు" అని పేర్కొన్నారు. భగవంతుడు తమకు ప్రజలకు సేవ చేసే బుద్ధి ఇచ్చాడని అచ్చెన్న వివరించారు. చేసిన పాపాలకు శిక్ష తప్పదని గ్రహించి వైసీపీ నుంచి టీడీపీలోకి వద్దామని నీవు విశ్వప్రయత్నాలు చేశావంటూ ఎద్దేవా చేశారు. నీలాంటి నేరగాళ్లకు, ఆర్థిక ఉన్మాదులకు టీడీపీలో స్థానం లేదని తేల్చడంతో దిక్కు తోచక పిచ్చి వాగుడు వాగుతున్నావు అని దుయ్యబట్టారు. నువ్వు, నీ నాయకుడు జగన్ ఎన్ని వేషాలు వేసినా... మీ పాపం పండింది, చేసిన ప్రతి తప్పుకు శిక్ష అనుభవించాల్సిందే అని స్పష్టం చేశారు.

## డీజే చప్పుళ్లతో గుండెలు అదురుతున్నయని ఆందోళన

- మొదటి పేజీ తరువాయి

పబ్బుల్లో డ్యాన్సులు చేసినట్లే ర్యాలీల్లోనూ చేస్తున్నారని తెలిపారు. డీజే శబ్దాలను కట్టడి చేయాలని చాలా ఫిర్యాదులు వస్తున్నట్లు తెలిపారు. అందుకే వివిధ వర్గాలను సమావేశానికి ఆహ్వానించినట్లు చెప్పారు. అందరి నుంచి అభిప్రాయ సేకరణ చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. నివేదికను పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. డీజే శబ్దాలను అదుపు చేయకుంటే ఆరోగ్యాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు అధికారులు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, కాంగ్రెస్, బీజేపీ, మజ్లిస్, బీఆర్ఎస్ సహా వివిధ పార్టీలకు చెందిన నేతలు పాల్గొన్నారు.

# ఒక్కరే కొట్లాడితే తెలంగాణ రాలే..

- మొదటి పేజీ తరువాయి

ఏలుకుంటా. నా కుటుంబం కోసం ఏలుకుంటా అన్నాడు. ఇవ్వాళ ఖజానా ఖాళీ అయింది" అని పరోక్షంగా మాజీ సీఎం కేసీఆర్‌ను విమర్శించారు.

ఏ స్వార్థం లేకుండా తెలంగాణ కోసం విద్యార్థులు పోరాటం చేశారని.. నిస్వార్థంతో సిద్దిపేటలో 1500 రోజులు ఉద్యమం చేశారని గుర్తు చేశారు. ప్రజల కోసం ప్రభుత్వంపై పోరాటం చేయాలని కానీ.. ఎమ్మెల్సీ రూపంలో ప్రభుత్వం కలిసి పని చేసే అవకాశం వచ్చిందన్నారు. తెలంగాణలోని వనరులు ప్రతి ఒక్కరికి అందాలని ఆకాంక్షించారు. తెలంగాణలో ఆకలి చావులు ఉండకూడదని, ప్రతి ఒక్కరికి ఉద్యోగం వచ్చేలా రాష్ట్ర అభివృద్ధి కోసం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.

## మూసీ రివర్ బెడ్‌లో సర్వే షురూ

- మొదటి పేజీ తరువాయి

డబుల్ బెడ్రూం ఇండ్లలోకి వెళ్లాలని అవగాహన కల్పించారు. వరద ముప్పు నుంచి హైదరాబాద్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఉప్పల్‌మండలంలోని రివర్ బెడ్ ఏరియాలో అధికారులు ఒక అడుగు ముందుకువేసి.. పదకొండు కుటుంబాలకు వనస్థలిపురంలోని డబుల్‌బెడ్రూం ఇండ్ల తాళాలు కూడా అప్పగించారు. వారిని ఒప్పించి, రివర్ బెడ్ ఏరియా నుంచి ఖాళీ చేయించి డబుల్ బెడ్రూం ఇండ్లలో గృహ ప్రవేశం చేయించారు.

**ఉదయం 9 గంటలకే ఫీల్డ్‌లోకి..**

సర్వే కోసం మొత్తం 25 టీమ్స్‌ఏర్పాటు చేయగా.. ఇందులో హైదరాబాద్ జిల్లా పరిధిలో 16, రంగారెడ్డి జిల్లా పరిధిలో 4, మేడ్చల్ మల్కాజ్‌గిరిజిల్లా పరిధిలో ఐదు టీమ్స్ పనిచేస్తున్నాయి. మూసీ రివర్‌బెడ్‌లో నిర్మాణాలు అధికంగా ఉన్న బహదూర్‌పురాలో ఐదు టీమ్స్, హిమాయత్‌నగర్‌లో మూడు టీమ్స్, నాంపల్లిలో మూడు టీమ్స్ పని చేస్తున్నాయి. గురువారం ఉదయం 9 గంటలకే ఫీల్డ్‌పైకి వెళ్లిన టీమ్‌లోని అధికారులు ప్రతి ఇల్లు తిరుగుతూ 'ఆర్బీఎక్స్' మార్క్‌వేశారు. యజమానులతో మాట్లాడుతూ "సొంత ఇల్లా? కిరాయికి ఉంటున్నారా? ఎన్నేండ్ల నుంచి ఉంటున్నారు?

ఎంతమంది ఉంటున్నారు? ఆధార్ కార్డ్, రేషన్‌కార్డ్, కరెంట్ బిల్లు, ఇంటి పేపర్లు, యజమాని ఎవరు?" అని అడుగుతూ డాక్యుమెంట్లు పరిశీలిస్తూ వివరాలు నమోదు చేసుకున్నారు. హైదరాబాద్ జిల్లాలో 1,071 ఇండ్లు, కమర్షియల్‌కట్టడాలుండగా.. గురువారం 780 ఇండ్లకు మార్కింగ్‌చేశారు. మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లాలో 239 ఇండ్లు ఉండగా 75 ఇండ్లకు, రంగారెడ్డి జిల్లాలో 332 ఇండ్లు ఉండగా రాజేంద్రనగర్ మండలంలో 150 ఇండ్లకు మార్క్‌చేశారు. ఇక్కడ 32 షెడ్లను నిర్వాహకులే స్వయంగా తొలగించుకున్నారు.

## అమరావతిలో స్పోర్ట్స్ సిటీ

- మొదటి పేజీ తరువాయి

నుంచి క్రీడలను ప్రోత్సహించేందుకు తగిన సదుపాయాలు కల్పించాలని చంద్రబాబు సూచించారు. క్రీడలు, యువజన సర్వీసులపై సచివాలయంలో గురువారం సీఎం సమీక్ష నిర్వహించారు. 'రాష్ట్రంలో క్రీడారంగం అభివృద్ధికి గ్రామస్థాయిలో క్రీడామైదానాలు, నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడావికాస కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలు, రాష్ట్రస్థాయిలో ఉన్నత ప్రమాణాలతో శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేయాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)తోపాటు, క్రీడా సంఘాలు, సమాఖ్యల సహకారం తీసుకోవాలి' అని అధికారులను ఆదేశించారు.

**ఉద్యోగ అవకాశాలు కల్పించేలా క్రీడా విధానం**

'అత్యుత్తమ ప్రతిభ గల క్రీడాకారులకు ప్రైవేట్, ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా క్రీడా విధానం ఉండాలి. రాష్ట్రానికి మరిన్ని పతకాలు సాధించేలా క్రీడాసంఘాలు, సమాఖ్యలను ప్రోత్సహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి' అని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

**సర్టిఫికెట్ల జారీ కోసం యాప్**

'రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ద్వారా జారీచేస్తున్న క్రీడా సర్టిఫికెట్ల విషయంలో అవకతవకలకు ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకత పాటించాలి. ఇందుకోసం యాప్‌ను రూపొందించాలి. డేటా భద్రంగా ఉంచాలి. క్రీడారంగం అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకోవాలి' అని ముఖ్యమంత్రి అధికారులను కోరారు. శాప్‌లోని శాశ్వత ఉద్యోగుల పదవీవిరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంపు ప్రతిపాదనలపై సీఎం సానుకూలంగా స్పందించారని క్రీడలశాఖ మంత్రి ఎం.రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. పెండింగ్‌లోని 35 క్రీడావికాస కేంద్రాల భవన నిర్మాణాలను రూ.23 కోట్లు వెచ్చించి పూర్తిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. క్రీడారంగానికి మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తామని మంత్రి వివరించారు.

## లక్ష్మీనరసింహస్వామి వారికి నిత్య కళ్యాణం



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 26:** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు గురువారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.

## స్పోర్ట్స్ లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

**పలమనేరు నియోజకవర్గం, సెప్టెంబర్ 25 సి కె న్యూస్.**







పలమనేరు మండల స్థాయిలో జరుగుతున్న, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో పలమనేరు నారాయణ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు.
వివరాలు ఇలా ఉన్నాయి
పలమనేరు మండల స్థాయిలో జరుగుతున్నటువంటి స్టేట్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్లో పలమనేరు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూలు నుండి, తొమ్మిదవ తరగతి చదువుతున్న టీ.తనవ్, అండర్ 17,నూరు మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. అదే విధంగా 8వ తరగతి చదువుతున్న కే. చైత్ర అనే విద్యార్థిని అండర్ 14,కోకో గేమ్స్ లో, జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన విద్యార్థులను, నారాయణ విద్యా సంస్థ ప్రిన్సిపాల్ కె. ధరణి కుమార్, అకడమిక్ ఇంచార్జ్ మునిరెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ జి వినోద్ కుమార్ విద్యార్థులను ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులతోపాటు టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపేట్ గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.



**సి కే న్యూస్ షాద్ నగర్ :సెప్టెంబర్ 26:**కేశంపేట్ మండలం కొత్తపేట గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. నేటి సమాజంలో ఐలమ్మ గారి ఆశయలను, పట్టుదల కృషిని సమాజంలో అందరికీ తెలియజెప్పి, బానిసత్వాన్ని నశింపజేసి, అందరూ చైతన్యవంతంగా ఉండేవిధంగా పాటుపడాలని పాల్గొన్న నాయకులు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## చేగుంట మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు,ఘనంగా

**సెప్టెంబర్ 27 (సి కె) చేగుంట :** చేగుంట మండల కేంద్రంలో, పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మాజీ ఎంపీపీ, మాసుల శ్రీనివాస్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, వీరు మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చిట్యాల (చాకలి) ఐలమ్మ,బహుజన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని వారు, పేర్కొన్నారు ఈ సందర్భంగా రజాక సోదరులతో కలిసి





చేగుంట లోని, చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి కేక్ కట్ చేశారు జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయన్నారు మట్టిలోనే ఐలమ్మ జీవితమే నిదర్శనముగా నిలిచిందన్నారు
ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, అధ్యక్షుడుశంకర్, ఉపాధ్యక్షుడు యాదగిరి, కోశాధికారి రవి, డిష్ రాజు, వల్ప మహేష్, మేకల సతీష్, షాదుల్లా, అంజి, శరత్, సాయిబాబా, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు,

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 26,** వీర నారి చాకలి ఐలమ్మ జయంతిని గురువారం జిల్లా కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ , కొత్వల శ్రీనివాస రావు డి.సి.ఎం.ఎస్. ఛైర్మన్ పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యాక్రమాన్ని ప్రారంభించారు, తదుపరి జిల్లా కలెక్టర్ వీరనారి చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర మన భావితరాల వారికి ప్రతీక అని, తెలంగాణ వీరవనిత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి, భూపోరాటం తో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు పోరాటం చేసిన వీరవనిత, తెలంగాణ ముద్దు బిడ్డ అని కుల వృత్తిని ప్రోత్సహకరంగా సాగే సూచనలు చేయడం జరిగినది, విశ్వకర్మ పథకము చేతి వృత్తులు వారు అధిక సంఖ్య లో నమోదు చేసుకొవాలని సూచించారు. ఈ కార్యాక్రమంలో రమాదేవి, కలెక్టరేట్ పరిపాలనాధికారి, విద్యాచందన డి.ఆర్.డి.ఒ. , సంజీవ రావు, మైనర్టి సంక్షేమాధికారి, బి.సి. కమ్యూనిటి సంఘ నాయకులు ఇంద్రాల దుర్గయ్య , సుంకర అజిత్ , నేరళ్ళ రమేష్ , చిటికెన ముసలయ్య , ముదిగొండ రాంబాబు, సర్వేశ్ , నీలావతి, లలిత ,విజయలక్ష్మీ, అంజమ్మ, కొదుమురి



సత్యనారాయణ తదితరులు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ కార్యాక్రమము ఇ. ఇందిర, కన్వీనర్ / జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నిర్వహించారు.

## విద్యతో సమాజంలో సమానత్వం సాధ్యం....





- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం
- వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్ 26:**
విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
గురువారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా, వైరా రోడ్డులో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహనీయుల జయంతి వేడుకల సందర్భంగా వారి జీవితం నుంచి మనం ఏం నేర్చుకోవాలనే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. సమాజంలో మార్పు కావాలని, నవ సమాజ నిర్మాణం కావాలని ప్రతి ఒక్కరు ఆశిస్తారని, కాని ఆ దిశగా పని చేసిన గొప్ప వ్యక్తుల్లో చాకలి ఐలమ్మ ఒకరని కలెక్టర్ అన్నారు.
మన చుట్టూ సమాజంలో ఎక్కడైనా దౌర్జన్యాలు, దుర్మార్గాలు జరుగుతుంటే దానిని మనమే ఆపాలని, సామాన్యులు కూడా అసామాన్యమైన పనులు చేయగలరని చాకలి ఐలమ్మ నిరూపించారన్నారు. చైతన్యంతో ఎవరైనా నవ సమాజం నిర్మాణం కోసం కృషి చేయవచ్చని తెలిపారు.
ప్రపంచంలోనే భారత దేశం అతి గొప్ప దేశమని, ఇక్కడ ప్రతి ఒక్కరూ సమానమని మనం ముందుగా భావించాలని, కుల, మత, ప్రాంత, వర్ణ మొదలగు భేదాలను తొలగించాలని, దీని కోసం చదువును ఆయుధం చేసుకోవాలని, విద్యతో మాత్రమే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు. విద్య మహిళలకు చాలా కీలకమని, పాఠశాలల సందర్శనలో బాలికలు అధికంగా కనపడ్తుండటం చాలా సంతోషంగా ఉందని, నవ సమాజ నిర్మాణం కోసం ఆ బాలికలే బాటలు వేస్తారని కలెక్టర్ తెలిపారు.
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత అని అన్నారు. నేటి సమాజంలో కత్తి కంటే కలం (పెన్ను) గొప్పదని, ప్రతి ఒక్కరికి చదువు యొక్క ప్రాముఖ్యత తెలిసిందని అన్నారు. మన భవిష్యత్తు తరాలు మరింత సురక్షితంగా, మంచి వాతావరణంలో జీవనం గడపాలని, మనం పడిన ఇబ్బందులు వారు పడవద్దని ఆశిస్తూ మనమంతా పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు అధికార జిల్లా యంత్రాంగం 24 గంటలపాటు అందుబాటులో ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి. జ్యోతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కే. శ్రీలక్ష్మి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్, బీసీ సంఘం అడ్వకేట్ మేకల సుగుణారావు, కల్లుగీత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి అంజయ్య, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి, చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటప్పయ్య, ప్రొఫెసర్ డా. బి.వి. రాఘవులు, రజక సంఘం జక్కుల వెంకట రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేంకటేశ్వర్లు, తుపాకుల వెంకన్న, యడవల్లి భాస్కర్, బిసి సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవం



**సెప్టెంబర్ 26 (సి.కె )చేగుంట :**చేగుంట మండల పట్టణ కేంద్రలో తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సెప్టెంబర్ 26 1895 నాడు వరంగల్ జిల్లా కృష్ణాపురంలో జన్మించిందని, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడి తెలంగాణ ప్రజల తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పుకణిక అని మహిళాలోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని,అన్నారు. చేగుంట మండల ఎంఈఓ నీరజ మాట్లాడుతూ, మనమందరం వీరనారి చాకలి ఐలమ్మను , జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు, కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు పట్లూరు యాదగిరి మండల అధ్యక్షుడు రావుల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బాలిశెట్టి రేఖ, ఎస్టీయూ మండల అధ్యక్షులు గర్దాస్ మనోహర్ రావు , అమరేశ్వరి, సుధాకర్ రెడ్డి, రాజేశ్వర్, శారద, రమాదేవి, సరస్వతి, రమా, భవాని పులి రమేష్, తదితరులు పాల్గొన్నారు.
తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సెప్టెంబర్ 26 1895 నాడు వరంగల్ జిల్లా కృష్ణాపురంలో జన్మించిందని, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడి తెలంగాణ ప్రజల తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పుకణిక అని మహిళాలోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని,అన్నారు. చేగుంట మండల ఎంఈఓ నీరజ మాట్లాడుతూ, మనమందరం వీరనారి చాకలి ఐలమ్మను , జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు, కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు పట్లూరు యాదగిరి మండల అధ్యక్షుడు రావుల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బాలిశెట్టి రేఖ, ఎస్టీయూ మండల అధ్యక్షులు గర్దాస్ మనోహర్ రావు , అమరేశ్వరి, సుధాకర్ రెడ్డి, రాజేశ్వర్, శారద, రమాదేవి, సరస్వతి, రమా, భవాని పులి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొలుగుల నరసింహ ఏకలవ్య .

మీడియాతో మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తున్న మా కుటుంబము.
మా నాన్నగారు ఉన్నప్పుడు కూడా అప్పట్లో.
వలిగొండ సర్పంచిగా పనిచేసిన కుంభం రమణారెడ్డి కి రైట్ హ్యాండ్ గా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తి. మా కుటుంబము అప్పటి నుండి కాంగ్రెస్ పార్టీకి అన్నివేళలా పనిచేస్తూ. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ. పార్టీ బలోపితం కోసం కృషి చేస్తున్న మా కుటుంబం. మా సేవలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జిల్లా నాయకులు గుర్తించి. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు మంత్రిగారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఆలోచన చేసి .పరిశీలించి . మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి ఇవ్వాలి .పార్టీ కోసం అహర్నిశాలు ఎవరు కష్టపడ్డారు గుర్తించాలని. నిన్న మొన్న వచ్చిన కొత్త వ్యక్తులకు .పార్టీకి పనిచేయని వ్యక్తులకు మండలంలో గుర్తుపట్టలేని వ్యక్తులకు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం సమంజసం కాదని. అధిష్టానం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తులకు మాత్రమే నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ఆయన ప్రతి మీటింగ్ లో ప్రతి సభలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చెప్పున్నారు. ఈ విషయం అధిష్టానం గుర్తించాలని.
మీడియా ద్వారా ఎమ్మెల్యే ని సమన్వయంగా ప్రాధేయపడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి నాకే ఇవ్వాలని కోరుతూ బొలుగుల నరసింహ ఏకలవ్య. మీడియా ద్వారా ఆవేదన వ్యక్తం పరిచినారు.

## ఆలేరు మండల విద్యాశాఖ అధికారిగా ఎర్ర లక్ష్మి బాధ్యతలు స్వీకరణ...



**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 26:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల విద్యాశాఖ అధికారిగా ఎర్ర లక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మండలాలకు సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈవోలుగా అవకాశాలు కల్పిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.అందులో భాగంగా సీనియర్ గెజిటెడ్ జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు నోడల్ అధికారి విధులు నిర్వర్తించిన ఎర్ర లక్ష్మి నూతన మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విద్యాశాఖ అధికారి ఎర్ర లక్ష్మి మాట్లాడుతూ...ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రధానోపాధ్యాయురాలుగా,తదుపరి మండల విద్యాశాఖ అధికారిగా రావడం అనేది ఆనందంగా ఉందని అన్నారు.సకాలంలో ప్రతి పని పూర్తి చేయడం నా లక్ష్యంగా భావిస్తున్నానని వారు తెలిపారు.ప్రతి పాఠశాలను సందర్శించి విద్యా ప్రమాణాలను నాణ్యతలను పరిశీలించి ప్రభుత్వ కార్యక్రమాలు పాఠశాలలో 100% అమలు అయ్యేలా కృషి చేస్తానని,పిల్లలకు సేవ చేయడం భగవంతుడు ఇచ్చిన గొప్ప వరంలా భావించి,వచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకుంటాని తెలిపారు.రాబోయే రోజుల్లో విద్యా పరంగా మండలాన్ని ప్రథమ స్థానంలో వచ్చేలా చూస్తానని తెలిపారు.

# వయోవృద్ధుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకోవాలి

● జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే



**సి కే న్యూస్ (సంపత్ ) సెప్టెంబర్ 26:**వయోవృద్ధుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులకు సూచించారు.గురువారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆయన ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పోస్టర్ ను విడుదల చేశారు.వచ్చే అక్టోబర్ 1వ తేదీ వరకు నిర్వహించే ప్రపంచ వయోవృద్ధుల వారోత్సవ కార్యక్రమాలలో వయోవృద్ధుల రక్షణ, వారి హక్కుల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అనాధలైన వయోవృద్ధులను గుర్తించి వసతి సౌకర్యాలు కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగ,వయోవృద్ధుల సంక్షేమ అధికారి కే.నరసింహారావు, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ సభ్యులు మరియు రిటైర్డ్ ఎంప్లాయిస్ సోమన్న,రమేష్,జ్ఞానేశ్వర్, బాలేశ్వర్, చంద్రశేఖర్, బిక్షపతి,సిడిపిఓలు శైలజ,జ్యోత్స్న,స్వరాజ్యం, రమ,సమీరా మీర్జా,మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచలంలో హైడ్రా తరహాలో ఆక్రమిత దుకాణాలను తొలగిస్తున్న పంచాయతీ అధికారులు ...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 26,**ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి, గత 60 సంవత్సరాలు గా దుఖాణాల ను ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న సముదాయాన్ని జె.సి.బి ల సహాయం తో తొలగించే ప్రక్రియ చేపట్టిన అధికారులు.భద్రాచలం పట్టణంలోని ఆర్టిస్ట్ సందులో ఉన్న ప్రభుత్వ స్థలంలో అధికారులు పోలీసు భవనాన్ని నిర్మించ తలపెట్టిన నేపథ్యంలో గురువారం తొలగింపు చర్యలు చేపట్టిరు. ఇప్పటికే సుమారు 10 దుఖానాల ను తొలగించడంతో గత కొన్ని యండ్లగా ఇక్కడే వ్యాపారాలు చేస్తున్నవారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... ఇధే తరహాలో బాడా బాబులు అక్రమించి భవనాలు నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టారని, వారిని కూడా తొలగించాలని భాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## రాజపేట మండల విద్యాధికారిగా చందా రమేష్ బాధ్యతలు స్వీకరరణ...



**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 26:**యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల విద్యాధికారిగా చందా రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మండలాలకు సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓలుగా అవకాశాలు కల్పిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.అందులో భాగంగా రాజాపేట మండల విద్యాధికారిగా చందా రమేష్ బాధ్యతలు స్వీకరించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో నెలకొని ఉన్న పాఠశాలల స్థితిగతులపై పరిశీలించి మంచి విద్య బోధన అందించే విధంగా తన వంతు పాత్ర పోషిస్తానని చందా రమేష్ వివరించారు.విద్యాధికారిగా నియమితులైన చందా రమేష్ కు డి టి ఎఫ్ తరపున కట్ట ఎలందర్ రెడ్డి,జెల్లప్రభాకర్, శ్రీనివాసా చార్యులు మరియు మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల భద్రతా చర్యలను తీసుకోవాలి...






● జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 26:**రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల భద్రతా చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు.గురువారం నాడు కలెక్టరేటు కాన్ఫరెన్సు హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు.రోడ్ల అభివృద్ధికి సూచికలని, అలాంటి రోడ్ల మీద ప్రమాదాల నివారణ,ప్రమాదాల తగ్గింపుకు అన్ని రకాల భద్రతా చర్యలను తీసుకోవాలని,కమిటీలో వున్న శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చూడడం, ప్రమాదాలు జరిగే ముఖ్య ప్రదేశాలలో ప్రమాద సూచికలు, మలుపుల వద్ద స్పీడ్ లిమిట్స్ సూచికలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ప్రతి నెలా రోడ్డు భద్రతా చర్యలపై జరిగిన పురోగతి సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలల వద్ద ప్రత్యేకమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎయిమ్స్ వద్ద వెహికల్ అండర్ పాస్ కొరకు డిపిఆర్ వెంటనే రూపొందించాలని, అనంతరం టెండర్ దశకు వెళ్లాలని తెలిపారు. కొండమడుగు దగ్గర అండర్ పాస్ రోడ్ శాంక్షన్ అయిందని, ఒక నెలలో పనులు ప్రారంభం కావాలని, సింగన్నగూడెం అండర్ పాస్ పనులకు టెండర్లు పిలవాలని, రద్దీ ఎక్కువ ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.కమిటీ సమావేశంలో మెంబర్ కమ్ సెక్రటరీ, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి.బాల ప్రసాద్, అసిస్టెంట్ పోలీసు కమీషనర్ ఎం.ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీసు ఎం.ప్రభాకరరెడ్డి, మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ ఇమ్రాన్ అహ్మద్, రోడ్లు భవనాలు, పంచాయితీరాజ్ శాఖల ఇంజనీర్లు, నేషనల్ హైవే అథారిటీ, పంతంగి, గూడూరు టోల్ ప్లాజాల అధికారులు పాల్గొన్నారు

## పాఠశాల క్రీడల్లో జిల్లా స్థాయికి చేరిన యూనివర్సల్ విద్యాలయం విద్యార్థులు



**తల్లాడ, సెప్టెంబర్ 26 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** గత రెండు రోజులుగా డాన్ బాస్కో పాఠశాలలో జరిగినటువంటి నాలుగు మండలాల జోనల్ స్థాయి గేమ్స్ లో యూనివర్సల్ పాఠశాల కు చెందిన 8 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.

1 ఆర్ జిగీష. (లాంగ్ జంప్ ఫస్ట్ ప్లేస్) 2. ఎన్ భార్గవి (కబడ్డీ జూనియర్స్) 3. కే గౌతమి (కోకో జూనియర్స్)4. పి అను శ్రీ (కబడ్డీ సీనియర్స్) 5. వి కీర్తి (లాంగ్ జంప్ సీనియర్స్) 6. డి హరిదీప్ (100 మీటర్స్ సెకండ్ ప్లేస్)7. ఎన్ అఖిల్ (జూనియర్ వాలీబాల్) 8. డి హరి దీప్ (కబడ్డీ సీనియర్స్) జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు.

స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనందుకుగాను గర్వంగా మరియు ఆనందంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ టీ కే ప్రసన్నన్ అన్నారు. జోనల్ మీటి లో గెలిసి జిల్లా స్థాయిలో సీటు సాధించిన పాఠశాల విద్యార్థులను డైరెక్టర్ మేరీ సోఫియా ఇంచార్జి ప్రిన్సిపల్ యాకూబ్, మోహన్, నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 26,** స్వచ్ఛతా హీ సేవ లో భాగంగా గురువారం ఐటీసీ వావ్ సంస్థ (ఈ శ్రీ – ఫౌండేషన్) ఆధ్వర్యంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రామాని కి ముఖ్య అతిధిగా భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ పాల్గొని, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే తరాన్ని పుట్టబోయే పిల్లల్నీ ఆరోగ్యంగా రక్షించు కోవాలన్నా, మనం పీల్చే శ్వాస స్వచ్ఛంగా రావాలన్న, ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటి వృక్షంగా మారే వరకు బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. రాబోయే సమాజాన్ని కాపాడడంలో మనమంతా భాగస్వామ్యం కావాలని, పిల్లలకు ప్రతి రోజు మొక్కలకు నీళ్ళు పోసే విధంగా అలవాటు చేయాలని భద్రాచలం పట్టణ ప్రజలకు డా. రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.మనం మన పర్యావరణాన్ని రక్షించుకుంటే ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుందని, పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా చెట్లు నరికి వేయడం మొక్కలు నాటక పోవడం, ప్లాస్టిక్ వాడడం వల్ల ఇబ్బంది తలెత్తే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు సంఖ్య పెరిగి మరణాల సంఖ్య పెరుగుతుందని, మొక్కలు నాటితేనే మన నుంచి రోగాలను దూరం చేసుకువచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐటీసీ వావ్ సంస్థ కో– ఆర్డినేటర్ రమ్య, ఫీల్డ్ కో ఆర్డినేటర్లు సౌజన్య, రాజేశ్వరి, గ్రామ పంచాయతీ సూపర్వైజర్లు సంధ్య, జగదీష్, నిఖిలేష్, ఎం.మనోహర్, రమేష్ నాగేంద్ర, బీమపాక మనోహర్ సిఆర్పీ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి..





● జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జెండగే

**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 26:**వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జెండగే అన్నారు.గురువారం నాడు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా,భూమి,భుక్తి కోసం చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ వారి ఆశయాలను మనం పూర్తిగా సాధించేందుకు కృషి చేయాలని, తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుందని అన్నారు.వారి పోరాటాలు,ఆశయాలు అందరికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నదని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంఘాల ప్రతినిధులు వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాలు, పోరాటం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.జయంతి వేడుకలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శోభారాణి,జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగి రెడ్డి,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు,వివిధ సంఘాల ప్రతినిధులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో జమిలి ఎన్నికలను వ్యతిరేకిద్దాం

దూపటి వెంకటేష్..సిపిఎం ఆలేరు మండలకార్యదర్శి



**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 26:**తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా

సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ..జమీందారులు జాగిర్దారులు దేశముఖ్ లకు వ్యతిరేకంగా వీరనారి చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఉదృతం చేయడానికి ఊతంగా నిలిచిందని ,ఐలమ్మ చూపించిన తెగువ తెలంగాణ ప్రాంత ప్రజలలో రజాకార్లను నైజాం రాజ్యాన్ని కూల్చేంత స్ఫూర్తిని రగిలించిందని,వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో దేశ ప్రజలందరూ,కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం ప్రజాస్వామ్యాన్ని బలహీనపర చడమే కాక,రాష్ట్రాల హక్కులు హరించే విధంగా ఉన్న కేంద్ర ప్రభుత్వం విధానాలను వ్యతిరేకించాలని అన్నారు,పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకే ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం తెస్తుందని ఈ విధానాన్ని ప్రజాస్వామ్య వాదులందరు ఖండించాలని అన్నారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలని,అలాగే వాన కాలం రైతు భరోసా నిధులు ఎకరాకు 7500 వెంటనే జమ చేయాలని అన్నారు.ఈ కార్య క్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య,జూకంటి పౌలు,పిక్క గణేష్,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొమ్మ కంటి లక్ష్మి నారాయణ,చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలి.

ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 26,**సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు వేతనాల పెంపుదలకు, పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్– ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కిష్టాఫర్ లు పిలుపునిచ్చారు. గురువారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో బంగ్లోస్ వద్ద సివిల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఫారెస్ట్రీ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత దసరా పండుగ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులకు 5000/– రూపాయలు ఇన్సెంటివ్ కింద చెల్లిస్తున్నారని ఇది ఏఐటియుసి గుర్తింపు సంఘం సాధించిన విజయమని తెలిపారు. గతంలో కూడా బ్యాంకు వేతనాలు, కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎంపిఎఫ్ అమలు,హాస్పటల్ పుస్తకాలు తదితర హక్కులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలోని అమలు చేయించు కోవడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో సమస్యలను పరిష్కరించుకోవడానికి,ఈ ఎస్ఐ అమలు ,వేతనాల పెంపు తదితర సమస్యలను పరిష్కారానికి ఏఐటీయూసీ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజు, ఆదిలక్ష్మి , సుజాత, రంజిత్, సురేష్, మణెమ్మ, రమేష్,రాము, సాగర్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక వీరనారి చాకలి ఐలమ్మ..

- సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.
- ఘనంగా చాకలి ఐలమ్మ 192వ జయంతి వేడుకలు.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.
గురువారం నాడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సత్తుపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్షుడు వీరువాడ నాగభూషణం ఆధ్వర్యంలో స్థానిక బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద,వేంసూర్ రోడ్ లో గల ధోబి కానాలో చాకలి ఐలమ్మ 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి గౌరవ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువ ను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక వీరనారి చాకలి ఐలమ్మని ఆమె యొక్క స్ఫూర్తితో మహిళ లోకమంతా అన్ని రంగాల్లో ముందుకు కొనసాగాలని వారు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనునిత్యం పనిచేస్తుందని వారు తెలిపారు.
కోటి మహిళా యూనివర్సిటీని చాకలి ఐలమ్మ యూనివర్సిటీ గా నామకరణం చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రజక సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం దోబీ కాన లో మొక్కలను నాటారు .
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుస్స వెంకటేశ్వర్లు,సిపిఎం నాయకులు మోరంపూడి పాండు, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, పి డి ఎస్ యు నాయకులు శరత్, ఆర్టీసీ యూనియన్ నాయకులు మల్లికార్జున్, రజక సంఘం నాయకులు టోపీ శ్రీను, పంతంగి నరసింహారావు, రామ్మూర్తి తమ్ముడు, బలుసుపాటి ధను,లారీ యూనియన్ అసోసియేషన్ నాయకులు పి ఎల్ ప్రసాద్, రిటైర్ ఉద్యోగస్తుల సంఘ నాయకులు సుబ్బారావు, మాల మహానాడు నాయకులు సుదర్శన్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఐ శ్రీను, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులతో పాటుగా వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత సన్మార్గంలో నడవాలి.

– ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 26,
యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గం లో నడవడం ద్వారా భవిష్యత్తు బంగారు మయంగా మారుతుందని ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ అన్నారు గురువారం అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏ ఐ ఎస్ ఎఫ్) భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ నిర్మూలన మరియు ట్రాఫిక్ రూల్స్ పై సెమినార్ నిర్వహించారు ఈ సెమినార్కు భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు, యువత డ్రగ్స్ వాడకూడదని అదేవిధంగా డ్రగ్స్ సప్లై చేయకూడదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన శిక్షలు పడతాయని, చదువుకునే జీవితాలు నాశనమై పోతాయని, సమాజానికి తల్లి దండ్రులకు దూరమై జైల్లోనే గడపాల్సి ఉంటుంది అన్నారు. మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు సమాజానికి ఒక మంచి ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులు యువత ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల ఎన్నో మేలులు జరుగుతాయని, హెల్మెట్ ధరించాలని అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ ఉండాలని వీటి వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల తమ యొక్క ప్రాణాలను పోగొట్టు కుంటున్నారని తెలిపారు. విద్యార్థులు వారి యొక్క కాలనీలలో గ్రామాలలో అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఏఎస్ఎఫ్ భద్రాచలం పట్టణ మహాసభ జరిగింది ఈ మహాసభకు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు విద్యారంగ సమస్యలపై పోరాడాలని ఏఐఎస్ఎఫ్ స్కాలర్షిప్ల మీద విద్యారంగ సమస్యల మీద దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక విద్యార్థి ఉద్యమాలను చేస్తుందన్నారు. ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసింది గాని ఇంతవరకు యువతకు డిగ్రీలు పీజీలు పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించ లేకపోయింది అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు సాధన పల్లి సతీష్ మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్ కుమార్ కంభం మెట్టు శ్రీనివాస్ కవితకు మహేష్ తదితరులు పాల్గొన్నారు.
ఏఐఎస్ఎఫ్ పట్టణ నూతన కమిటీ ఎన్నిక ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులుగా ఎస్కే నయంపాసా ప్రధాన కార్యదర్శిగా మోత్కూరు జీవన్, ఉపాధ్యక్షులు గా జీవన్ చందు, జగదీష్ రాజేష్ నితిన్, నందు, శ్యామ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ ఎస్ డే కార్యక్రమాలు.




సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.సత్తుపల్లి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల లో స్వచత భారత్ క్యాంపెయిన్ కార్యక్రమాలు నిర్వహించారు . సింగల్ వాడక ప్లాస్టిక్ నీ పోగు వేశారు అలాగే క్లీన్ మరియు గ్రీన్ కార్యక్రమం నిర్వహణ , ర్యాలీ నిర్వహించారు,ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ కె. బి. జ్యోత్న్న , ఫ్యాకల్టీ, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎవరైనా అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదు .





- మున్సిపల్ అధికారులు పనితీరు పై అసంతృప్తి తెలియజేసిన ఎమ్మెల్యే మట్ట.
- మున్సిపల్ అధికారులు తో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ , మున్సిపల్ అధికారులు తో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సమీక్షా సమావేశం నిర్వహించినరు.
ఈ సమావేశంలో ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులు పని తీరు వివరాలను పేరు, పేరు నా తెలుసుకొని మున్సిపల్ అధికారుల పనితీరు పై అసంతృప్తి తెలియజేసినారు ఎమ్మెల్యే.
మున్సిపల్ పరిధిలో గల 23 వార్డు ల్లో పూర్తి స్థాయిలో త్వరగా శానిటేషన్, డ్రైనేజీ క్లీనింగ్, వీధిలైట్లు పనులు చెయ్యాలి అని అధికారులకు సూచించారు, గత ప్రభుత్వ కాలంలో సత్తుపల్లి మున్సిపాలిటీ అవినీతి మయం గా మారింది అని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎవరైనా అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదు అని ఎమ్మెల్యే అన్నారు.మున్సిపల్ అధికారులు ప్రజలకు అందుబాటులో వుంటూ ప్రజలకు ప్రభుత్వ సహకారం అందించాలని తెలిపారు ,పట్టణం లో అక్రమంగా అనుమతి లేకుండా నిర్మించిన భవనలు, కట్టడాలకు సంబంధిత అధికారులు ద్వారా నోటీస్ లు పంపించి, వెంటనే చర్యలు తీసుకోవాలి అని మున్సిపల్ అధికారులకు తెలిపినరు.
పట్టణ ప్రజలకు అవినీతి లేని పాలన అధికారులు అందించాలి అని దానికి మా వంతు సహకారం అందిస్తాము అని తెలిపినారు.
స్థానిక అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో , అన్ని మున్సిపల్ వార్డు ల్లో వెంటనే పరిశుభ్రత పనులు చెప్పట్టాలి అని తెలియజేసారు,ప్రజలకు పరిశుభ్రత, పచ్చధనం , ప్రభుత్వ కార్యక్రమాలు పై అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి అని ,ప్రభుత్వ భూములు కబ్జా కు గురి అయి ఉంటే వెంటనే వాటిని గుర్తించి ఒక నివేదిక తయారు చెయ్యాలి అని అధికారులు తెలియజేసారు.
ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్,సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి,సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మాతృసస్థ సీపీఐ, ఏఐటీయూసీలో చేరిన గుత్తుల.

- పార్టీ కండువా కప్పి ప్రాథమిక సభ్యత్వాన్ని అందించిన సాబీర్ పాషా.
- ఉద్యమ భావాలున్న ఏ1 వ్యక్తి బూర్జువాపార్టీల్లో ఇమడలేరు : సాబీర్ పాషా.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 26, ఏఐటీయూసీ, సీపీఐలో సుదీర్ఘకాలం పనిచేసి పార్టీ వీడిన మాజీ ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుత్తుల సత్య నారాయణ తిరిగి మాతృ సంస్థలో చేరారు. ఈ మేరకు చుంచుపల్లి మండలం, బాబుక్యాంపు ఏరియాలోని సీపీఐ కార్యాలయం 'రజబ్ అలీ భవన్'లో గురువారం జరిగిన కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ప్రాథమిక సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలం, పేద ప్రజలకోసం పోరాడే తత్వం ఉన్న వారు బూర్జువా పార్టీలలో ఇమడలేరని అన్నారు. ప్రజలకు, కార్మిక వర్గానికి మరింత సేవలు అందించేందుకు నిర్ణయం తీసుకొని తిరిగి పార్టీలో చేరేందుకు గుత్తుల ముందుకు వచ్చారని, పార్టీ, ప్రజా సంఘాల్లో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజాసేవ కోసం ముందుకు వచ్చేవారిని పార్టీ ఆదరిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వాసీ రెడ్డి మురళి, జి.బీరస్వామి, భూక్య దస్రు, జక్కుల రాములు, యాండ్ర మహేష్, భాగం మహేశ్వరరావు, గోపి కృష్ణ, మూడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పి డి ఎస్ యు 50 వసంతాల పోస్టర్స్ ఆవిష్కరణ.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 26,ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఏర్పడి 50 వసంతాలు (సంవత్సరాలు) పూర్తి కావస్తున్న సందర్భంగా 50 వసంతాల పోస్టర్స్ ఈరోజు మండల కేంద్రంలో మాజీ పి డి ఎస్ యు నాయకులు, ప్రస్తుత విద్యావేత్త అయిన బ్రహ్మారెడ్డి తో ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్న ఆర్థిక సమానతలు, కుల వివక్ష లాంటి తదితర సమస్యలు పేద విద్యార్థులకు ఒక శాపం గా మారాయని ఆ తరుణంలో అసమానతలను, వివక్షతను వ్యతిరేకిస్తూ అందరికి సమాన విద్యా అందాలని సమానతలు, వివక్షతలు లేని సమాజం ఏర్పడాలని చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉపాధి అందాలని ప్రగతిశీల ఉద్యమాలు పురుడు పుసుకోన్నాయి. జార్జి రెడ్డి, జంపాల ప్రసాద్ లు ఎంతోమంది విద్యార్థులు ఉద్యమాలతో తమ నిండు ప్రాణాలను అర్పించారు. వారి పోరాటాల ఫలితంగా మరియ వారి ప్రాణ త్యాగాల ఫలితంగా విద్యారంగంలో కొంతమేరకు మార్పులు వచ్చాయని అదే విధంగా సమస్యలు కూడ కొంత మేరకు పరిష్కారం అయ్యాయని విద్యార్థుల పోరాటాలు సమాజంలో చైతన్యాన్ని నింపుతాయని, పి డి ఎస్ యు సంస్థ ఎంతోమంది ప్రగతి శీలన అదేవిధంగా అనేకమంది విద్యార్థులను మతులుగా తీర్చిదిద్దామని నేడు సమాజంలో ఏర్పడిన వింత పోకడలకు ప్రగతిశీల వాదుల సరైన మార్గం చూపుతారని అందులో భాగంగానే ప్రగతిశీల పోరాటాలను ఉండాలని వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్. నాయకులు కే. వంశీ. ఓ మాధురి. కే జోషణ. జి అఖిల తదితరులు పాల్గొన్నారు.

## మా సమస్యలను పరిష్కరించండి.



- ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన ఏ ఈ ఓ లు.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.సత్తుపల్లి నియోజకవర్గం ఏ ఈ ఓ లు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ని ఏ ఈ ఓ లు కలిసి మా సమస్యలను పరిష్కరించండి అని వారి బాధను వ్యక్తం చేస్తూ వారి సమస్యలు పట్ల వినతి పత్రం నీ అందజేసినారు . ఏ ఈ ఓ ల సమస్యలను వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి, రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టి కీ తీసుకు వెళ్తాము అని ఎమ్మెల్యే మట్టా రాగమయి ఏ ఈ ఓ ల కు తెలియజేసినారు.

## చెట్లు నాటండి పర్యావరణ సమతుల్యానికి తోడ్పడండి...

సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 26:చెట్లు నాటి పర్యావరణానికి పర్యావరణ సమతుల్యతకు తోడ్పడాలని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఎన్సిసి ఆధ్వర్యంలో, స్థానిక మునిసిపల్ సిబ్బంది సహకారంతో ఎన్సిసి క్యాడేట్లచే చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, వాతావరణ నియంత్రణలో వాటి పాత్రతో పాటు, జీవవైవిధ్యం మరియు పర్యావరణ సమతుల్యతకు తోడ్పడే అవసరమైన పర్యావరణ వ్యవస్థ సేవలను చెట్లు అందిస్తాయని, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి, జీవవైవిధ్యానికి మద్దతు ఇవ్వడానికి మరియు పర్యావరణ సవాళ్లు మెరుగుపరచడానికి చెట్ల ఉపయోగపడతాయని అన్నారు. చెట్లు లేకుండా భూమిపై జీవం ఉండదని, చెట్లు నాటడం సామాజిక బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ ఉపాధ్యాయులు పసుపులేటి నరేంద్ర స్వామి, రెడ్డిపల్లి సైదులు, పూల నాగయ్య, హేమలత, మేఘరాజు, మరియు మునిసిపల్ సిబ్బంది నర్సింహ, బాలసిద్ధులు తదితరులు పాల్గొన్నారు.




## చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తి - మాజీ ఎంపీ నామ



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిధాయకమని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమెకు నివాళ్లు అర్పిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. భూమి కోసం, భుక్తి కోసం, దోపిడీ, పీడన నుంచి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను చాకలి ఐలమ్మ గడగడలాడించిందని తెలిపారు. ఆమె జయంతి సందర్భంగా ఆమె సేవలను నామ స్మరించుకున్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటిందని పేర్కొన్నారు. హక్కుల కోసం ఐలమ్మ చేసిన ఆత్మగౌరవ పోరాటం, నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర రైతాంగ పోరాటంలో కీలకమై, బహుజనులకు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఆమె నాయకత్వంలో భూమి కోసం సాగిన పోరాటం తెలంగాణలో ప్రజలకు స్ఫూర్తిని అందించిందని తెలిపారు. తెలంగాణ అస్తిత్వం కోసం ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యం నేటి సమాజానికి ఎంతో ప్రభావవంతమై ఉందని, నేటి తరానికి ఆమె ఆత్మగౌరవ పోరాటం ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని చెప్పారు. ఆమె జీవితం, సేవలు నేటి సమాజానికి స్ఫూర్తిగా నిలిచాయని స్పష్టం చేశారు.

## జే వి ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఎన్ సి సి ప్రవేశాలు .

కమాండింగ్ ఆఫీసర్ సంజయ్ కుమార్ భద్ర ఆధ్వర్యంలో.




సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.
స్థానిక జె వి ఆర్ ప్రభుత్వ స్వయంప్రతిపత్తి కళాశాలలో బుధవారం నాడు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎన్ సి సి ప్రవేశాలను కల్పించారు .తెలంగాణ 11వ బెటాలియన్ ఖమ్మం కమాండింగ్ ఆఫీసర్ సంజయ్ కుమార్ భద్ర ఆధ్వర్యంలో కళాశాలలో ఈ నియామకాలకు సంబంధించిన పోటీ పరీక్షలు నిర్వహించారు.జే వి ఆర్ కళాశాల విద్యార్థులతో పాటు దమ్మపేట ట్రైబల్ డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థులు ఈ ప్రవేశాలలో పాల్గొన్నారు .విద్యార్థులకు దేహదారుడ్య పరీక్షతోపాటు మౌఖిక మరియు రాత పరీక్ష ద్వారా సుమారు 50 మంది విద్యార్థులకు ఎన్ సి సి ప్రవేశాలు కల్పించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ గోపి ఎన్ సి సి అడ్మిన్ ఆఫీసర్ నవీన్ యాదవ్ లలిత్ సింగ్ కళాశాల ఎన్ సి సి కేర్ టేకర్ కె రవికుమార్ ఎన్ సి సి సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యాటక గుమ్మంగా ఖమ్మం ఖిల్లా

- ఖిల్లా పై శరవేగంగా రోప్ వే నిర్మాణం పనులు
- పాలేరు, వైరా రిజర్వాయర్లలో బోటింగ్ రిక్రియేషన్
- దక్షణా అయోధ్య భద్రాద్రికి ఆధ్యాత్మిక శోభ
- పర్యాటక అభివృద్ధి సమీక్షలో మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ఉమ్మడి ఖమ్మం జిల్లాను పర్యాటక గుమ్మంగా తీర్చిదిద్దుతామని, ఖమ్మం ఖిల్లా కు పూర్వ వైభవం తీసుకొచ్చేలా కిల్లా అభివృద్ధి చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం సెక్రటేరియట్ లో పర్యాటక అభివృద్ధిపై, ఖమ్మం జిల్లాలో నిర్మించతలపెట్టిన రోప్ వే పనులపై తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి, ఎండీ ప్రకాశ్ రెడ్డి తో మంత్రి తుమ్మల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా పై రోప్ వే నిర్మాణ పనులు శరవేగంగా చేపట్టాలన్నారు. రోప్ వే బ్రిడ్జి లోయర్ పాయింట్ దగ్గర పార్కింగ్ కోసం, యంత్రాల తరలింపు కోసం స్థలం విశాలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోయర్ పాయింట్ నిర్మాణానికి లకారం చెరువు పరిసర ప్రాంతం అనువుగా ఉంటుందని , ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. టూరిజం హబ్ గా ఖమ్మం ఖిల్లా ను మార్చాలన్నారు. నిధులను సమకూర్చే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. రోప్ వే తో పాటు అమ్యూస్ మెంట్ పార్కులు, హెూటళ్ల నిర్మాణాలు, వాటర్ ఫాల్స్, హాళ్ళ నిర్మాణం రెండో దశలో చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ,ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దక్షిణ అయోధ్య భద్రాద్రి లో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాద్రిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు అభివృద్ధి వస్తువుల కల్పనకు కృషి చేస్తామన్నారు ఖమ్మం జిల్లాలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, వైజ్ఞానిక యాత్రలకు శ్రీకారం చుడుతామన్నారు. నేలకొండపల్లి బౌద్ధ స్తూపం భక్త రామదాసు ధ్యాన మందిరం, కుసుమంచి శివాలయం టూరిజం సర్క్యూట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. టూరిజం కార్పోరేషన్ ఎండి మాట్లాడుతూ, రోప్ వే పనులకు సంబంధించి ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. వాటి నిర్మాణ పనులు చేపట్టడానికి ఈ రంగములో పేరెన్నికగన్న సంస్థలను సంప్రదించడం జరిగిందన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటం మరువ లే నది. మాజీ సర్పంచ్ రాం



**సీకే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) సెప్టెంబర్ 26..** వీర తెలంగాణ పోరాటం లో నాజాం దొరల పై బంధు కు ఎక్కుపెట్టిన వీర నారి పొరాటం మరువలేనిదని చిన్న కందుకూరు మాజీ సర్పంచ్ రాంచందర్ అన్నారు. యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు లో చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించు కొని ఆమె విగ్గ హానికి పూల మాలలు వేసి నవాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రాజక సంఘం నాయకలు.తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కి అర్హత ఉన్న వ్యక్తిని.

నన్ను పార్టీ గుర్తించాలి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొలుగుల నరసింహ ఏకలవ్య . ఆయన మీడియాతో మాట్లాడుతూ.

గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తున్న మా కుటుంబము.

మా నాన్నగారు ఉన్నప్పుడు కూడా అప్పట్లో.

వలిగొండ సర్పంచిగా పనిచేసిన కుంభం రమణారెడ్డి కి రైట్ హ్యాండ్ గా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తి. మా కుటుంబము అప్పటి నుండి కాంగ్రెస్ పార్టీకి అన్నివేళలా పనిచేస్తూ. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ. పార్టీ బలోపితం కోసం కృషి చేస్తున్న మా కుటుంబం. మా సేవలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జిల్లా నాయకులు గుర్తించి. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు మంత్రిగారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఆలోచన చేసి .పరిశీలించి . మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి ఇవ్వాలి .పార్టీ కోసం అహర్నిశాలు ఎవరు కష్టపడ్డారు గుర్తించాలని. నిన్న మొన్న వచ్చిన కొత్త వ్యక్తులకు .పార్టీకి పనిచేయని వ్యక్తులకు మండలంలో గుర్తుపట్టలేని వ్యక్తులకు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం సమంజసం కాదని. అధిష్టానం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తులకు మాత్రమే నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ఆయన ప్రతి మీటింగ్ లో ప్రతి సభలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చెప్తున్నారు. ఈ విషయం అధిష్టానం గుర్తించాలని.

మీడియా ద్వారా ఎమ్మెల్యే ని సమన్వయంగా ప్రాధేయపడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి నాకే ఇవ్వాలని కోరుతూ బొలుగుల నరసింహ ఏకలవ్య. మీడియా ద్వారా ఆవేదన వ్యక్తం పరిచినారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు**

**సెప్టెంబర్ 26.** యాదాద్రి భువనగిరి జిల్లాలి వలిగొండ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో బీసీ సంఘం మండలాధ్యక్షులు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు బత్తిని రాఘవేందర్ గౌడ్, గంజి రమేష్, శేఖర్, జావీద్, రవి, గంజి చంద్రయ్య, గ్రంథాలయ ఇన్చార్జ్ పిట్టల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో ఘనంగా రజక సంఘాల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- అన్ని వర్గాల నాయకుల నివాళి





**సి కే న్యూస్ షాద్ నగర్ :సెప్టెంబర్ 26:** తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని,ఆత్మ గౌరవాన్ని కాపాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అనీ షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద స్థానిక రజక సంఘాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయా వర్గాల నాయకులు ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ చాకలి ఐలమ్మ అంటూ ఎమ్మెల్యే శంకర్ తదితరులు నినాదాలు చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ..భూమి కోసం భుక్తి కోసం,వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో పాల్గొన్న వారిలో అగ్రగణ్యురాలు చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు.చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని చాకలి ఐలమ్మ కు తగిన గుర్తింపు లభించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. కోఠి మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టడమే కాకుండా ఐలమ్మ మనవరాలు శ్వేతకు కూడా ప్రభుత్వ గుర్తింపు పదవిలో నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు.చాకలి ఐలమ్మ ఆశయాల సాధన కోసం అన్ని వర్గాలు కృషి చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యత వర్ధిల్లాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం తాలూకా అధ్యక్షుడు పెంటయ్య,షాద్ నగర్ టౌన్ అధ్యక్షుడు నందిగామ రాంచందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి,బాబర్ అలీ ఖాన్,చెంది తిరుపతి రెడ్డి,గంద్రాతి బాలరాజు గౌడ్, కొంకల్ల చెన్నయ్య, దంగు శ్రీనివాస్ యాదవ్,అగ్గనుర్ బస్వం అప్ప,చలివెంద్రం పల్లి రాజు,మైనార్టీ నేత ఇబ్రహీం,ఖదీర్, జాంగారి రవి,ముభారక్ ఖాన్,డాకం మనీష్ కుమార్,చించెడ్ అనంతం,లింగారెడ్డి గూడ అశోక్,దేవగిరి కృష్ణ,నందిగామ శంకర్, దేవగిరి రామకృష్ణ,కారుకొండ చెన్నయ్య,కారుకొండ నర్సింలు,రజక సంఘం నేతలు అంతయ్య, రాజు, అనిల్, మల్లేష్, నర్సింహ,శ్రీశైలం,గణేష్,జుట్టు అనిల్, కిరణ్,జంగయ్య,నందిగామ రాంబాబు,జర్నలిస్టులు శ్రీశైలం,రమేష్,రమేష్ కన్న,ఆలుగొండ శ్రీనయ్య,ఆంజనేయులు,సత్య నారాయణ, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు..


## ఫలించిన తాండ్ర వీరేందర్ రెడ్డి పోరాటం

**2005 సంవత్సరంలో మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి రైతులు తో కలిసి పోరాటం**

**ఇప్పులపల్లి గ్రామ శివారులో ఉన్న ఐరన్ పరిశ్రమ వల్ల చుట్టుపక్కల గ్రామాల రైతులు నష్టపోయారు**

**స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించాలి**

**ఈ నెల 10న హైకోర్టు తుది తీర్పు వెల్లడి**



**సి కే న్యూస్ షాద్ నగర్ :సెప్టెంబర్ 26:** షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలో పచ్చని పంట పొలాలలో స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను నెలకొల్పడంతో పంటలు పండక రైతులు రోడ్డున పరిశ్రమలను మూసివేయాలని పోరాటాలు చేసిన నాడు ఫలితం దక్కలేదు. 2005 సంవత్సరంలో మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి తో కలిసి రైతులు నియోజకవర్గంలోని స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను మూసివేయాలని హైకోర్టులో ఫీల్ దాఖలు చేశారు. నాటి నుంచి సాగిన పోరాటంలో రైతులకు అనుకూలంగా ఈనెల 10వ తేదీన తీర్పు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చీఫ్ జస్టిస్ హాలోక్ అరధే, శ్రీనివాసరావు కూడిన హైకోర్టు ప్రత్యేక బెంచ్ ఈనెల 10వ తేదీన తీర్పు వెల్లడించింది. జనావాసాలకు కిలోమీటర్ దూరం పరిధిలో ఉన్న పరిశ్రమలను సంవత్సరం లోపల ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధికారులకు ధర్మాసనం సూచించింది.పంట పొలాలలో పరిశ్రమలను నెలకొల్పడంతో కాలుష్యం నియంత్రణ కొనసాగిస్తున్నారా లేదా అనే విషయాన్ని రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ రెండు నెలల లోపల నివేదిక సమర్పించాలని తీర్పులో వెల్లడించారు. పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని వెల్లడించారు. సంవత్సరాల తరబడి రైతులు పరిశ్రమలను మూసివేయాలని ధర్నాలు నిర్వహించిన ఎవరు పట్టించుకోలేదు. సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి రైతుల తరఫున పోరాడి నేడు అనుకూలంగా తీర్పు రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పులపల్లి గ్రామ శివారులో ఉన్న ఐరన్ పరిశ్రమ వల్ల చుట్టుపక్కల గ్రామాల రైతులు నష్టపోయారు. ఈ తీర్పు వల్ల ఇలాంటి పరిశ్రమాలు ఈ ప్రాంతం నుండి తరలిపోయేందుకు అవకాశం ఉన్నట్లు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## డంపింగ్ యార్డ్ను ఎత్తివేయండి

- కమీషనర్ కు సి.పి.ఐ వినతి
- సమయం ఇవ్వండి ప్రత్యామ్నాం చూస్తాం: కమీషనర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** రావర్తనగర్ బి .సి. కాలనీ వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ తో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అక్కడి నుంచి దంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలనిసిపిఐ ఆధర్యంలో కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్యా కు వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం నగరంలోని 60వ వార్డులో ఏర్పాటు చేసిన డంపింగ్ యర్డుకు న నగరం లో ని వ్యర్థాలను తరలిస్తున్నారని దీని వలన రోగాలు వ్యాపించడంతోపాటు భూగర్భ జాలాలు సైతం కలుషితమై రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని వినతిపత్రంలో తెలిపారు. చిన్నపిల్లలకు చర్మ సంబంధిత వ్యాధులు వస్తున్నామని ఆసుపత్రులు వ్యర్థాలను సైతం ఇక్కడికి తరలిస్తున్నారని వారు తెలిపారు. ఇటీవల వరదల వలన ఏర్పడిన బురధమ సైతం ఇక్కడికే తరలిస్తున్నారని దీనితో టి. ఎస్.జి.ఓస్ కాలనీ, ధానవాయిగూడెం కాపర్తినగర్ బి.సి. కాలనీ, రామన్నపేట, రమణ గుట్ట, గౌడన్న కాలనీలలో నివసిస్తున్న వేలాది మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తక్షణం దర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన మున్సిపల్ కమీషనర్ ఆర్మ స్పందిస్తూ రావర్తినగర్ డంపింగ్ యార్డను త్వరలో మూసివేస్తామని, ప్రత్యామ్నయ స్థలాలను చూస్తున్నామని ఆయన తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహ్మద్ మౌటానా, ఖమ్మంనగర కార్యదర్శి ఎస్.కె. జానిమియా, సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, తాది వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు బోడ వీరన్న, తా నిర్మల గాదె లక్ష్మినారాయణ, కరకణాల బాబు, సోమయ్య, బానోత్ చందర్, బోగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు
- పాలేరు ఎడమ కాల్వ కట్టను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం
- శాశ్వత పరిష్కారం కోసం కట్టను 10 అడుగులు వెడల్పు పెంచుతాం
- పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**

పాలేరు ఎడమ కాల్వ ఆయకట్టుకు సంబంధించి జిల్లాలో చివరి భూముల వరకు సాగునీరు అందిస్తామని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

కూసుమంచి మండలం హట్యాతండా లోని పాలేరు ఎడమ కాల్వ నీటి విడుదల ప్రక్రియను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం పరిశీలించారు.

పాలేరు ఎడమ కాల్వ కట్ట వైపు ఊట నీటిని 100 హెచ్.పీ. సామర్థ్యం గల 11 మోటార్ల ద్వారా సుమారు 200 క్యూసెక్కుల నీటిని కాలువలోకి ఎత్తి పోసే ప్రక్రియను, అసిస్టెంట్ ఇంజనీరింగ్ విద్యుత్ ఆపరేషన్ విభాగాన్ని కలెక్టర్ పర్యవేక్షించారు. నీరు ఎలా వచ్చిందో క్షుణ్ణంగా తెలుసుకున్నారు. పాలేరు నుంచి జుజ్జులరావు పేట వైపు కట్ట చివరి వరకు నడిచి కట్ట పటిష్టతను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పాలేరు ఎడమ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్న రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు తప్పనిసరిగా అందిస్తామని కలెక్టర్ తెలిపారు.

పాలేరు ఎడమ కాల్వ ద్వారా 2500 నుంచి 3000 క్యూసెక్కుల సాగునీటి విడుదల చేస్తున్నామని, ప్రస్తుతం 10.9 అడుగుల ప్రవాహం మేర నీరు విడుదల అవుతుందని అన్నారు. క్రమక్రమంగా నీటి ప్రవాహం పెంచుతూ ఆయకట్టుకు నీరు విడుదల చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

వానాకాలం పంట సంరక్షణ కోసం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.

కలెక్టర్ పర్యటన సందర్భంగా ఇరిగేషన్ ఇఇ అనన్య, కూసుమంచి తహసీల్దార్ సురేష్, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ 129వజయంతివేడుకలు



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరవనిత తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ విగ్రహ కమిటీ అధ్యక్షులు మైసోళ్ళ లక్ష్మీనరసింహ, వలిగొండ పట్టణ రజక సంఘం అధ్యక్షులు మైసోళ్ళ నరసింహ, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో కలుకూరి అంజయ్య, మైసోళ్ళ యాదగిరి,శంకర్, రమేష్,మచ్చగిరి,వెంకటేష్, ప్రవీణ్,తిరుపతయ్య,సత్తయ్య, మైసోళ్ళ శ్రీకాంత్, ప్రశాంత్,నరేష్,మధు, కిషన్, చింటూ,సాయి రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బయో మైనింగ్ ద్వారా చెత్త నియంత్రణ - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 26, గురువారం మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డ్ లు ప్రక్షాళన కోసం బయో మైనింగ్ విధానం పై ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లోని డంపింగ్ యార్డులో బయో మైనింగ్ విధానంలో చెత్త ను శుద్ధి చేసేందుకు వీలుగా అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ బయో మైనింగ్ విధానం ద్వారా డంపింగ్ యార్డ్ లో భారీగా పేరుకుపోయిన చెత్తను మిషన్ల ద్వారా శుద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ పరిమాణంలో ఉన్న వ్యర్థాలు అంటే ప్లాస్టిక్ బాటిళ్లు, కొబ్బరి బోండాలు, రాళ్లు, బట్టలు వంటివి, ప్లాస్టిక్ మెటీరియల్ లోను రీసైక్లింగ్ చేయగలిగినవి, రీసైక్లింగ్ చెయ్యలేనివి వివిధ దశలలో బయటకు వస్తాయన్నారు. గ్లాస్ ను కూడా ఫెర్నెస్ లో వేసి రీసైకిల్ చేసి, అన్ని వేరు వేరు చేయగా వచ్చిన మెటీరియల్ ను వర్మీ కంపోస్ట్ గా మార్చగలిగే మ్యాన్యుర్ ను పార్కుల్లో మొక్కలకు, డివైడర్ లో మొక్కలకు ఎరువుగా ఉపయోగపడుతుందని, మిగిలిన రాళ్లను లో లెవెల్ ఏరియాను కప్పి పెట్టడాని కి ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిలింగ్ చేసే కంపెనీలకు అమ్మడం ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీల లో బయోమైనింగ్ ప్లాంటును ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్తశుద్ధి అనంతరం డంపింగ్ యార్డ్ లోని కాళీ ప్రదేశాలలో సుబాబులు, జామాయిల్ సాగు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా లోని నాలుగు మున్సిపాలిటీలలో ఆదాయ వనరులుగా బాంబో మొక్కలు మరియు బాదం మొక్కలు సాగు చేయడం ద్వారా ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డీవోలు దామోదర్ రావు, మధు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా కాలుష్య నివారణ అధికారి రవీందర్ మరియు నాలుగు మున్సిపాలిటీల కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు కాంచనపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించినారు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 26. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని కాంచన పెల్లి గ్రామంలో వీరనారి తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు సందర్భంగా జిల్లా నాయకులు వడ్డెబోయిన వెంకటేష్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు.

## ఆత్మకూరు %ూ=ుఖ -ూ%మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : ఆత్మకూరు పట్టణ కేంద్రంలో %ూ=ుఖ - ూ%మండల సర్వసభ్య సమావేశం స్థానిక %దీ=%గార్డెన్లో బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది %ూ=ుఖ ూ% నూతన మండల అధ్యక్షులుగా

మజ్జిగ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా జెట్ట. రవీందర్, అసోసియేట్ అధ్యక్షులుగా జి వెంకన్న, మహిళ ఉపాధ్యక్షురాలుగా ఏ రామాంజమ్మ, కార్యదర్శిగా జి సైదులు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య ,జిల్లా గౌరవాధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి ,పత్రికా సంపాదక వర్గ సభ్యులు బి ఉపేంద్రరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టి గోపాల్ రెడ్డి ,కే మహాదేవరెడ్డి నిరంజన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పద్మా రెడ్డి ,ఆలేరు అధ్యక్షుడు జి మధు ఎన్నికల అధికారులు మోటకొండూరు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే ఉమా శేఖర్, శ్రీపతి నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## గీత కార్మికునికి తీవ్ర గాయాలు



సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 26:రోజువారి వృత్తిలో భాగంగా కొలనుపాక గ్రామానికి చెందినటువంటి మాటూరి నాగరాజు గురువారం రోజున ఉదయం 9:30 గంటలకు తాళ్లు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు తాడు పైనుండి జారి పడడం జరిగింది. వెన్నుకు తీవ్ర గాయాలు అవ్వడంతో ఆలేరు ఏరియా హాస్పిటల్ కి తీసుకురావడం జరిగింది. పేషెంట్ కండిషన్ సీరియస్ ఉండడం చూసి అక్కడి నుండి హైదరాబాదుకు కు తరలించడం జరిగింది. ప్రభుత్వం అతని కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు దూడల రమేష్ గౌడ్,బైరి విశ్వనాథం గౌడ్ ,సంపత్ గౌడ్ ,సాగర్ గౌడ్, మాస పేట నరేందర్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పేదల జీవితాలతో “హై డ్రా”మాలు వద్దు....

- మాజీ ఎంపీ మీడియం బాబురావు
- ,ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించాలి....!
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు.
- అట్టహాసంగా సిపిఐఎం సుందరయ్య నగర్ శాఖ మహాసభ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 26, హైడ్రా పేరుతో భయ ఆందోళనకు గురి చేస్తూ పేదల జీవితాలతో తలగాటలు ఆడితే సిపిఐఎం చూస్తూ ఊరుకోదని పట్టణంలో చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు మరోసారి పునరాలోచించు కోవాలి అని మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు అన్నారు. గురువారం సుందరయ్య నగర్ శాఖ మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన పథకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాబురావు పాల్గొని మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రోడ్డు పక్కనే జీవిస్తున్న పేదలను ఆక్రమ పేరుతో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా బుల్డో జర్లతో కూల్చేసే ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పేదలకు చిరు వ్యాపారస్తులకు ప్రత్యా న్యాయం చూపించి అప్పుడు ఖాళీ చేపించాలని హైడ్రా తరహా పాలన భద్రాచలం మంచిది కాదని బాబురావు స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వెంటనే ప్రారంభించాలి
మచ్చ వెంకటేశ్వర్లు

పార్లమెంటే ఎన్నికల ముందు హడావుడిగా భద్రాచలంలో ప్రారంభించిన ఇందిరమ్మ పథకం నేటి వరకు అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని వెంటనే ఇందిరమ్మ పథకాన్ని ప్రారంభించి అర్హులైన పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సుందరయ్య నగర్ శాఖా మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పట్టణంలో నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదవాళ్ల కు కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వం పేదవాడికి సొంత ఇల్లు లేకుండా చేసిన ఫలితంగానే ఎన్నికల్లో ఘోర ఓటమి పాలైన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకోవాలని మచ్చ సూచించారు. పేదవాళ్ల జోలికి వచ్చిన ఏ ప్రభుత్వం నిలబడలేదన్న విషయాన్ని పాలకులు మర్చి పోకూడదని మచ్చ హితువు పలికారు. ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యురాలు సున్నం గంగా అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కమిటీ సభ్యులు జి లక్ష్మీకాంత్ ఎస్ డి ఫిరోజ్ స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


## మమిళ్ల చెరువు కట్ట మరమ్మత్తు పనులను పరిశీలిస్తున్న

- కాంగ్రెస్ పార్టీ నాయకులు
- మరమ్మతులకు కోటి 89 లక్షలు మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్
- నాణ్యతా ప్రమాణాలతో చెరువు కట్ట పునరుద్ధరిస్తాం
- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 26:ఇటీవల కురిసిన అకాల వర్షానికి మఠంపల్లి మండల కేంద్రంలోని మామిళ్ళ చెరువు ఇటీవల కురిసిన వర్షానికి పెద్ద పెద్ద గండ్లు పడడంతో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి పునరుద్ధరణ పనులను పరిశీలించారు. చెరువు మరమ్మత్తు కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కోటి 89 లక్షలు మంజూరు అయ్యాయని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ చెరువు కట్ట మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేసి,పనులలో నాణ్యతగా చేపించి రైతులకు అతికొద్ది రోజుల్లో అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా పనులు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికంటి బుచ్చయ్య,మాజీ ఎంపీటీసీ కటికల ప్రభుదాస్ మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు తవిడబోయిన నాగేశ్వరరావు,గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి శౌరి, మాజీ సర్పంచ్ కర్నె వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తవిడబోయిన వెంకటయ్య, తుమ్మా దిలీప్ రెడ్డి,బొమ్మకంటి గోపి గోపాల్ దాస్ పిచ్చయ్య,పొట్టా బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ్ అభియాన్ కార్యక్రమం



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 26: సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని బక్కమంతులగూడెం సెక్టార్ పరిధిలోని మంచ్యాతండా అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి సూపర్వైజర్ నిర్మల ఆధ్వర్యంలో పోషణ అభియాన్ పోషణ మాసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మఠంపల్లి మండల ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, అంగన్వాడి సూపర్వైజర్ నిర్మల మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పాలు, పండ్లు, గుడ్లు, ఆకుకూరలు, చిరుధాన్యాలు ఏ మోతాదులో తీసుకోవాలో సూచించారు. పరిసరాల పరిశు భ్రతను తప్పక పాటించాలని, చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని ఆరు నెలలు దాటిన పిల్లలకు అంగన్వాడిలో అందించే బాలమృతాన్ని తప్పక అందించాలని అంగన్వాడీలో పిల్లల యొక్క ఎత్తు బరువులను ప్రతినెల తప్పకుండా చూపించుకోవాలని తెలియజేశారు. అంగన్వాడిలో పలు రకాల ఆహార ధాన్యాలు పప్పులు ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతాలు, అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం, ఆహార ధాన్యాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు వసంతలక్ష్మి,రేవతి, కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ఎఎన్ఎమ్ లు ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు,ఆయాలు, బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకుల నివాళులు



పెబ్బేరు సెప్టెంబర్26 (సి కే న్యూస్)
తెలంగాణ దిక్కర స్వరానికి నిలువుటద్దం, మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత, వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మహనీయురాలి విగ్రహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట రాములు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరమణ,సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్,గంధం రంజిత్ కుమార్,యుగంధర్ రెడ్డి, దయాకర్ రెడ్డి పూలమాలలు వేసి గురువారం నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రాజశేఖర్,సురేందర్ గౌడ్,బానుప్రకాష్ రెడ్డి,శివకుమార్,సత్యనారాయణ,జగదీశ్వర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ రాములు,సత్యనారాయణ రెడ్డి,ఎల్లస్వామి పాల్గొన్నారు,

## చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి .

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం.




సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. మహిళ రక్షణ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని అప్పుడే మహిళా హక్కులు పరిరక్షింపబడతాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవిటి సరళ అన్నారు, గురువారం సత్తుపల్లి మండల 5వ, ఐద్వా మహాసభ సిద్ధారం గ్రామంలో ఆంగోతు చిట్టెమ్మ, బొప్పన లక్ష్మి ల అధ్యక్షతన జరిగింది,

ఈ మహాసభలో పాల్గొని సరళ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణ కోసం అనేక చట్టాలు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, ఈ చట్టాలు అమలు నిష్పక్ష పాతంగా ఆ వ్యవస్థలతో పని చేయించినప్పుడు మాత్రమే చట్టాలు అమలు పకడ్బందీగా జరుగుతాయని, అంతేగాని ఇది జరగకుండా మహిళలకు పూర్తిగా న్యాయం జరగడం అసాధ్యమని ఆమె అన్నారు, అందుకు మహిళలందరూ సమైక్యంగా కదలి రావాలని ఆమె పిలుపునిచ్చారు,

ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మహిళలు దళితులు గిరిజనులపై అత్యంత దాడులు సంఘటనలు జరుగుతున్నాయి అన్నారు, మహిళలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలు భారతదేశంలో ప్రతిరోజు జరుగుతూనే ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు, మనత్వం కొరకు పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు, జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన మహిళలందరికీ నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు,

తొలిత మహాసభ ప్రాంగణంలో ఐద్వా పతాకాన్ని రేసు లక్ష్మి ఎగురవేశారు,

అనంతరం ఐద్వా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు

ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులుగా యలగం పార్వతి, జాజిరి జ్యోతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, వీరితోపాటు మరో 13 మంది మండల కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు,

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, పెనుబల్లి ఐద్వా మండల కార్యదర్శి నాగమణి, మారేశ్వరి,నాగేంద్ర, బండి సత్యవతి, వాసం నిర్మల,వెంకటరమణ,రాణి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## చేగుంటలో కుంటలను కబ్జాలు గా మార్చుకున్న బడాబాబులు



సెప్టెంబర్ 26 (సీ కే) చేగుంట :చేగుంట మండల కేంద్రంలో కుంటలను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, మీడియాతో మాట్లాడుతూ, గత ప్రభుత్వం హయాంలో అధికారం అడ్డుపెట్టుకొని, అక్రమంగా నిర్మాణాలు చేపట్టా రాణి, వారు మండిపడ్డారు,

చేగుంట. గతంలో ఈ ప్రాంతాన్ని ‘చేకుంటగా పిలిచేవారు. వాడుకంలో చేగుంటగా మారిపో యింది. చేగుంటలో కుమ్మరికుంట, మామిడి కుంట, సింగారికుంట, కాకుల కుంట, ఉల్లెన్ కుంట, గౌకుంట అనే ఆరు కుంటలు ఉన్నాయి. కుంటలని దళారులు కబ్జామ్ చేయడం జరిగింది ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోగలరు,

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు మాసాయిపేట శ్రీనివాస్, బాల్ రెడ్డి, సోమ వెంకటేష్, మాదాస్ శేఖర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు,

# ఫోటో స్టోరి: కాబోయే అక్కినేని కోడలు స్టన్నింగ్ ఫోజ్

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత స్టైలిష్ నటీమణుల జాబితా తిరగేస్తే అందులో శోభిత పేరు టాప్‌లో ఉండాల్సిందే. నేటితరంతో జాన్వీ, సారా, అనన్య, కియరాతో పోటీపడే సత్తా తెలుగమ్మాయి(తెనాలమ్మాయి) శోభితకు ఉంది. బీచ్ సొగసుల విశాఖ నుంచి ముంబై సహా రాజధానిలో అందాల పోటీల్లో పాల్గొని కిరీటం గెలుచుకున్న అనుభవజ్ఞురాలిగా, టాప్ మోడల్ గా శోభిత ఉన్నత స్థాయిని అందుకుంది. అది ఇప్పుడు రంగుల ప్రపంచంలో తన హవాకు అన్ని విధాలా సహకరిస్తోందని చెప్పాలి. స్టైల్ కంటెంట్ లో శోభితను కొట్టేవాళ్లే లేరు. నటనా ప్రతిభలోను తనను మించిన వారు లేరు. అంత గొప్ప పేరు తెచ్చుకుంది. త్రిష, తమన్నా, కాజల్ లాంటి అందగత్తెలకు లేని పేరు ఇప్పుడు బాలీవుడ్ లో శోభితకు ఉంది అంటే అది అతిశయోక్తి కాదు. అంతేకాదు శోభిత నటించిన %-%ది నైట్ మేనేజర్%-% ప్రతిష్ఠాత్మక ఎమ్మీ అవార్డ్స్ 2024 ఉత్సవాలకు వెళుతోంది. ఇలాంటి క్రెడిట్ సౌత్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన ఇతర నటీమణులకు లేదు. %ూశ్రీంశీ =ఝుం% - జపనీస్ రెస్టారెంట్ ప్రారంభించిన నేహాశర్మ ఇక ఇదే ఉత్సాహంలో శోభితలో జోష్ అంతకంతకు పెరుగుతోందే కానీ తరగడం లేదు. ఇటీవలే నాగచైతన్యతో నిశ్చితార్థం అనంతరం ఈ బ్యూటీ మరింతగా షైన్ అవుతోంది. తాజాగా శోభిత షేర్ చేసిన ఓ ఇన్ స్టా ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. చూడగానే స్వీట్ 16 అనిపిస్తోంది! అంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. బ్లాక్ చెక్డ్ ప్యాంట్‌తో క్లాసిక్ వైట్ టాప్‌లో శోభిత స్టైలిష్ గా కనిపించింది. నల్లటి మాస్కరా, ఓపెన్ హెయిర్, బ్రౌన్ లిప్‌స్టిక్ తన గ్లామర్ ని మరింతగా ఎలివేట్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ స్పెషల్ లుక్ అభిమానుల సోషల్ మీడియాల్లో వైరల్ గా మారుతోంది.



## సంయుక్తా మీనన్ ట్రెండీ లుక్ ప్యూర్ పర్ఫెక్షన్



## జాన్వీ కపూర్ డ్రెస్ ఎప్పుడూ షోస్టాపర్



## ఖాన్‌ల త్రయానికి పోటీగా రణబీర్?



1000 కోట్ల క్లబ్ .. ఇటీవల భారతీయ సినిమాకి 500 కోట్ల నుంచి 1000 కోట్ల మధ్యలో వసూళ్లు సాధ్యమవుతున్నాయి. తెలుగు, కన్నడం, హిందీ చిత్రసీమలు ఈ ఫీట్ ని సాధించాయి. బాలీవుడ్ లో ఖాన్ ల త్రయంలో సల్మాన్ మినహా మిగతా ఇద్దరూ వీటిని అందుకున్నారు. 1000 కోట్ల క్లబ్ అనగానే అమీర్ ఖాన్ దంగల్, షారూఖ్ పఠాన్-జవాన్ గుర్తుకు వస్తాయి. అయితే ఖాన్‌ల నుంచి మునుముందు ఇదే తరహా విజయాలు సాధ్యమేనా? అన్న చర్చా వేడెక్కిస్తోంది. ప్రస్తుత సన్నివేశం చూస్తుంటే, 500 కోట్లు అంతకుమించి వసూళ్లను సాధించే క్లబ్ లలో ఖాన్ లు ఉన్నారు. అమీర్ తదుపరి తారే జమీన్ పార్ సహా సోలో హీరోగా నటించే ప్రాజెక్టుపై దృష్టి సారించాడు. మరోవైపు షారూఖ్ ఖాన్ కింగ్ సహా పఠాన్ 2 పై పూర్తిగా దృష్టి పెట్టాడు. సల్మాన్ ఖాన్ ఆశలన్నీ మురుగదాస్ %-%సికందర్%-% పై ఉన్నాయి. ఇదే సమయంలో రణబీర్ యానిమల్ 2 తో తిరిగి భారీ విజయాన్ని నమోదు చేస్తాడని అంచనా. పఠాన్ 2, సికందర్ చిత్రాలకు భారీ వసూళ్లను సాధించే ఆస్కారం చాలా ఎక్కువ. అదే సమయంలో యానిమల్ లాంటి బ్లాక్ బస్టర్ కి సీక్వెల్ గా రానున్న యానిమల్ పార్క్ కూడా వెయ్యి కోట్ల క్లబ్ ని అందుకునేందుకు ఆస్కారం ఉందని అంచనా. %ూశ్రీంశీ =ఝుం% - అనిరుధ్ మీద మళ్లీ అదే కంప్లైంట్ అదంతా అటుంచితే... ఖాన్ ల త్రయానికి సందీప్ వంగా అతి పెద్ద పోటీ. అతడు తెరకెక్కించే యానిమల్ పార్క్ పై హైప్ చాలా ఎక్కువగా ఉంటుంది. రణబీర్ కపూర్ తన కెరీర్ బెస్ట్ ని మరోసారి అందుకుంటాడని నమ్ముతున్నారు. సల్మాన్ ఖాన్ కానీ, రణబీర్ కానీ నటించిన సినిమాలేవీ ఇంకా 1000 కోట్ల క్లబ్ లో చేరలేదు. ఆ ఇద్దరూ మునుముందు ఈ ఫీట్ ని అందుకుంటారని అభిమానులు ఆశిస్తున్నారు. ఖాన్‌ల త్రయానికి పోటీగా కపూర్‌ని సందీప్ వంగా నిలబెడతాడతాడని మెజారిటీ వర్గం భావిస్తోంది.